


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 168 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 08 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరు

**- రామచందర్ రావు**



- తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు
- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం
- మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు

2

---

## రామ మందిర విరాళాల్లో అవినీతి లేదన్న ప్రభుత్వ వర్గాలు..

**- రూ.3,300 కోట్లకు పూర్తి లెక్కలు**



- రూ.3,300 కోట్లకు పూర్తి ఆడిట్ జరిగిందని వెల్లడి
- నగదు లెక్కించే సమయంలోనే చోరీ జరిగిందని స్పష్టీకరణ
- ఆరుగురు కాంట్రాక్టు సిబ్బందిని అరెస్టు చేసిన పోలీసులు
- కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్న సుప్రీంకోర్టు

2

---

# వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం..

## - ముహూర్తం ఫిక్స్

- ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం
- యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

---

## యాక్సిడెంట్‌లా కనిపించేలా చంపేయ్..

**- ప్రియుడికి భార్య మెసేజ్‌లు చూసి భర్త షాక్**



- హత్య చేసేందుకు భార్య కుట్ర పన్నిందని ఆరోపిస్తూ పోలీసులకు భర్త ఫిర్యాదు
- భార్య మొబైల్‌లో చాటింగ్ ద్వారా బయటపడిందని ఆరోపణ
- మహబూబాబాద్ జిల్లా దోర్నకల్‌లో ఘటన
- చాటింగ్ స్క్రీన్‌షాట్లను పోలీసులకు సమర్పించిన బాధితుడు

2

---

## చేనేత రంగానికి రూ.980 కోట్లు విడుదల - మంత్రి తుమ్మల

- పీపుల్స్ ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల
- రైతన్నకు, నేతన్నకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి
- 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామన్న మంత్రి



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారతీయ సంస్కృతికి, వారసత్వానికి చేనేత ప్రతీక అని, గద్వాల, పోచంపల్లి, నారాయణపేట వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమాన ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి తెలిపారు. చేనేత రంగానికి ఇప్పటివరకు రూ.980 కోట్లు విడుదల చేశామని, అందులో చేనేత రుణమాఫీ కింద రూ.49.27 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. 'నేతన్న భరోసా' ద్వారా ఏడాదికి రూ.18,000 ఆర్థిక సాయం, 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.

---

## కేసులకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతాం

**- మంచిర్యాల కోర్టుకు హాజరైన బాల్క సుమన్**

- క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటన కేసు
- కోవా లక్ష్మితో కలిసి కోర్టుకు హాజరైన బాల్క సుమన్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు పోరాటం ఆపబోమని వ్యాఖ్య



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటనపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తో కలిసి ఆయన ఈరోజు మంచిర్యాల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను సెప్టెంబర్ 25కు వాయిదా వేసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్... క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అక్రమ మార్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కోట్ల రూపాయలు, బ్లాంక్ చెక్కులు చూపించినా లొంగకపోవడంతోనే తమపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని విమర్శించారు.

---

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

- జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ
- నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు
- రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్



2

---

## రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

- రోడ్ల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై ఉన్నత స్థాయి సమీక్ష
- కాంట్రాక్టర్ ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలన్న కోమటిరెడ్డి
- కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరిక



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రోడ్డు పనులు చేపట్టే చిన్న కాంట్రాక్టర్లపై మైనింగ్ శాఖ అధికారులు పది రెట్ల వరకు అతిగా పెనాల్టీలు విధించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సచివాలయంలో రహదారుల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో వారు .......

2

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో
# బీజేపీ ఒంటరి పోరు
### - రామచందర్ రావు

**మొదటిపేజీ తరువాయి..** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి పొత్తులు లేకుండానే బరిలోకి దిగుతామని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన సమయం చూసి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వంలో పెరుగుతున్న అవినీతిపై పోరాడాలని, అధికారంలోకి వచ్చేందుకు పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని జాతీయ నాయకత్వం తమకు సూచించినట్లు రామచందర్ రావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళతామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.

## రామ మందిర విరాళాల్లో అవినీతి లేదన్న ప్రభుత్వ వర్గాలు..
### - రూ.3,300 కోట్లకు పూర్తి లెక్కలు

**మొదటిపేజీ తరువాయి..** యోధ్య రామ మందిరానికి వచ్చిన విరాళాలపై వస్తున్న ఆరోపణలను ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. రూ.3,300 కోట్ల విరాళాల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశాయి. మొత్తం నిధులకు స్వతంత్ర ఆడిటర్లు పూర్తిస్థాయిలో లెక్కలు పరిశీలించి ధ్రువీకరించారని వెల్లడించాయి. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు వచ్చిన రూ.3,300 కోట్ల విరాళాలపై ఎం/ఎస్ వి శంకర్ అయ్యర్ అండ్ కో సంస్థ ఆడిట్ నిర్వహించింది. ఆలయ నిర్మాణానికి రూ.1,800 కోట్లు, భూసేకరణకు రూ.400 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. ఈ చెల్లింపులన్నీ బ్యాంకుల ద్వారానే జరిగాయని, నగదు లావాదేవీలు లేవని పేర్కొంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటన నగదు లెక్కించే సమయంలో జరిగిన చోరీ మాత్రమేనని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమించిన సైనిక్ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థకు చెందిన ఆరుగురు సిబ్బంది నగదు దొంగిలించినట్లు సీసీటీవీ ఆధారంగా గుర్తించి వెంటనే అరెస్టు చేసినట్లు తెలిపాయి. వారికి ఆలయ ట్రస్ట్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం పనితీరును సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తోందని వెల్లడించాయి. సీనియర్ ఐపీఎస్ అధికారులు విచారణ చేపడుతున్నారని తెలిపాయి.

## రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి..** మాట్లాడారు. రూ.5 కోట్ల విలువైన అంశానికి ఏకంగా రూ.54 కోట్లు పెనాల్టీ విధించడం అత్యంత దారుణమని, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్‌ను కోమటిరెడ్డి కోరారు. అక్రమ మైనింగ్ చేసేవారిని వదిలేసి, రోడ్ల పనులు చేసే అమాయక కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రులు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హ్యామ్ మోడల్ రోడ్ల పనులను వేగవంతం చేసి, 2028 నాటికి రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించడమే లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మెటల్ పర్మిషన్ల పేరుతో వేధించవద్దని, కాంట్రాక్టర్ల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని మైనింగ్ శాఖ అధికారులను మంత్రి వివేక్ ఆదేశించారు.

## బోనాల పండగ: సైబరాబాద్ పరిధిలో
# మద్యం దుకాణాలు బంద్



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాల నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక ఆదేశాలు వెలువడ్డాయి. పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా, ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం దుకాణాలను మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేశ్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు ఆగస్టు 9 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమల్లో ఉంటాయి. కుకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను మూసివేయాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అయితే, స్టార్ హోటళ్లు మరియు రిజిస్టర్డ్ క్లబ్బులలోని బార్లకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు లభించింది. తెలంగాణ వ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ పరిసరాల్లో అత్యంత వైభవంగా జరిగే బోనాల ఉత్సవాల దృష్ట్యా ఈ ఆంక్షలు విధించారు. ఇప్పటికే హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కూడా ఇటువంటి ఆంక్షలే అమలులో ఉన్నాయి.

# 'యాక్సిడెంట్‌లా కనిపించేలా చంపేయ్'..
## ప్రియుడికి భార్య మెసేజ్‌లు చూసి భర్త షాక్

**మొదటిపేజీ తరువాయి..** తన జీవిత భాగస్వామే తన ప్రాణాలకు ముప్పుగా మారిందని ఓ భర్త చేసిన ఫిర్యాదు మహబూబాబాద్ జిల్లాలో కలకలం రేపింది. భార్య మొబైల్‌లో కనిపించిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సందేశాలు చూసిన తర్వాత తనను హత్య చేయించే కుట్ర నడుస్తోందని అనుమానించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. అతను అందించిన చాటింగ్ వివరాల ఆధారంగా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన గాదె రాజేశ్వరరావు ప్రస్తుతం ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు. 2016లో సూర్యాపేట జిల్లా రాఘవాపురానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నెల 27న మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్లిన సమయంలో భార్య మరో వ్యక్తితో చనువుగా ఉండటాన్ని గమనించినట్లు రాజేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై పెద్దల సమక్షంలో మాట్లాడాలని నిర్ణయించి మరుసటి రోజు తన అన్నను తీసుకొచ్చేందుకు వెళ్లాడు. భార్యతో కనిపించిన వ్యక్తి ఆ సమయంలో తనను వెంబడించినట్లు గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేయగా అతను తప్పించుకుని వెళ్లిపోయాడని తెలిపాడు. అనుమానం మరింత పెరగడంతో భార్య మొబైల్‌ను పరిశీలించానని, అందులో ఉన్న చాటింగ్ చూసి షాక్‌కు గురయ్యానని రాజేశ్వరరావు చెప్పాడు. ఇంట్లో చంపొద్దని, బయట యాక్సిడెంట్‌గా కనిపించేలా హత్య చేయాలని భార్య, ఆమెకు పరిచయం ఉన్న పురిమెట్ల సైదులుకు పలుమార్లు మెసేజ్‌లు పంపినట్లు ఆరోపించాడు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో జరిగిన సంభాషణల స్క్రీన్‌షాట్లను కూడా పోలీసులకు సమర్పించాడు. భార్య, ఆమెతో సన్నిహితంగా ఉన్న వ్యక్తి కలిసి తనను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ ఈ నెల 1న డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. తాజాగా బాధితుడు ఖమ్మం రూరల్ పోలీసులను మరోసారి కలిసి పూర్తి వివరాలు అందించాడు. ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

**మొదటిపేజీ తరువాయి..** జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఉద్యమం కన్నా సీజేపీ ఉద్యమానికే ఎక్కువ స్పందన : శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు



**నేటి శుభోదయ, ముంబై :** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సమస్యలు, పరీక్షల్లో అక్రమాలపై తమ పార్టీ నేత రాహుల్ గాంధీ 'ఛాత్రోం కీ గూంజ్' పేరిట ప్రచారం నిర్వహించినప్పటికీ, ఆ తర్వాత వెలుగులోకి వచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఉద్యమానికే ప్రజల నుంచి, ముఖ్యంగా విద్యార్థుల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన అంగీకరించారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో శశిథరూర్ మాట్లాడుతూ, "సీజేపీ చేపట్టిన అంశాలనే మా పార్టీ, రాహుల్ గాంధీ 'ఛాత్రోం కీ గూంజ్' ద్వారా కొన్నిరోజుల ముందే లేవనెత్తారు. కానీ ఆ ప్రచారానికి ఎందుకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదో మేం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల నాడిని మేము సరిగ్గా పట్టుకోవాలి" అని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని కోటాలో జూన్ 17న రాహుల్ గాంధీ ఈ ప్రచారాన్ని ప్రారంభించగా, సీజేపీ నిరసనలు జూన్ 20న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మొదలయ్యాయి. సీజేపీ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి, అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసిన విషయాన్ని శశిథరూర్ ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. 2029 నాటికి 'జెన్-జీ' అతిపెద్ద ఓటింగ్ వర్గంగా మారుతుందని, వారి ఆకాంక్షలను రాజకీయ పార్టీలు అర్థం చేసుకోవాలని శశిథరూర్ సూచించారు. "వీధిలో చేయాల్సిన పోరాటం వీధిలో, సభలో చేయాల్సిన పోరాటం సభలో చేయాలి" అంటూ తమ పార్టీ వ్యూహంపై తన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. ఐఐఎంయూఎన్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరు కావడం, అదే వేదికపై శశిథరూర్ కూడా కనిపించడంపై వస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. భిన్నమైన అభిప్రాయాలు ఉన్నవారితో చర్చించవద్దని చెప్పడం సరికాదని, తాను కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగానే ఉంటూ తన స్వతంత్ర అభిప్రాయాలను వ్యక్తం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఫార్చ్యూన్ ఆయిల్ కంపెనీకి భారీ జరిమానా..
# నాణ్యత పరీక్షలో ఫెయిల్..!

- **ఫార్చ్యూన్ ఆయిల్ తయారీ సంస్థ ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్‌కు జరిమానా**
- **సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో విటమిన్ల లోపం ఉన్నట్టు గుర్తింపు**
- **ఉత్పత్తి నాణ్యతలేనిదిగా ప్రకటించిన ఆహార భద్రతా సంస్థ**
- **నూనె సురక్షితమేనని, న్యాయ పోరాటం చేస్తామని కంపెనీ వెల్లడి**

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** ప్రముఖ వంట నూనెల బ్రాండ్ ఫార్చ్యూన్ తయారీ సంస్థ, ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్‌కు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జరిమానా విధించింది. ఫార్చ్యూన్ బ్రాండ్‌కు చెందిన సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు లోపించాయని నిర్ధారణ కావడంతో ఈ చర్యలు చేపట్టింది. గోవాలోని తాజ్ ఫోర్ట్ అగ్వాడా రిసార్ట్ అండ్ స్పా నుండి సేకరించిన ఒక లీటర్ 'ఫార్చ్యూన్ ఫ్రయోలా' రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ నమూనాను ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్‌లో పరీక్షించారు. ఈ పరీక్షల్లో నూనెలో ఉండాల్సిన విటమిన్-ఏ, విటమిన్-డి స్థాయిలు నిర్దేశిత పరిమితుల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో ఆహార భద్రతా, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం, ఈ ఉత్పత్తిని 'నాణ్యతలేనిది'గా అధికారులు వర్గీకరించారు. ఈ ఫలితాలపై సదరు సంస్థ అప్పీల్ చేయడంతో, ఆ నమూనాను మరో రిఫరల్ ల్యాబొరేటరీలో పునఃపరీక్షించారు. రెండోసారి నిర్వహించిన పరీక్షల్లోనూ విటమిన్-డి స్థాయి తక్కువగా ఉన్నట్లు ధ్రువీకరణ కావడంతో ప్రాసిక్యూషన్‌కు అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో, గోవాలోని అడ్జుడికేటింగ్ అధికారి కంపెనీపై జరిమానా విధించారు. అయితే, జరిమానా మొత్తాన్ని అధికారులు ఇంకా వెల్లడించలేదు. ఈ అంశంపై ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ స్పందిస్తూ, తమకు ఇంకా అధికారిక ఉత్తర్వుల కాపీ అందలేదని పేర్కొంది. ఇది కేవలం విటమిన్ల స్థాయికి సంబంధించిన అంశమేనని, ఉత్పత్తి భద్రతకు ఎలాంటి ఢోకా లేదని, ఈ నూనె వినియోగానికి పూర్తి సురక్షితమని స్పష్టం చేసింది. నిల్వ చేసే విధానం, కాంతి, కాల పరిమితి వంటి కారణాల వల్ల విటమిన్ల స్థాయి మారే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. ఆర్డర్‌ను సమీక్షించిన అనంతరం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు తాము కట్టుబడి ఉన్నామని సంస్థ వివరించింది. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తున్న సంస్థలపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇటీవల కఠిన చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.



## తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్





**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** తిరుపతి తిరుమల దేవస్థానాన్ని కాలినడ కన చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి లలిత, కుమార్తెలు గాయత్రి, చందనతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తన సతీమణి ఇందుమతి తో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు సుభిక్షంగా జీవించాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం మరింత సేవ చేసే శక్తి, అవకాశాన్ని ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నామని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు.

## బొమ్మ సత్యప్రసాద్ మృతి పట్ల తుమ్మల యుగంధర్ సంతాపం

**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** బొమ్మ గ్రూప్స్ అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ సత్య ప్రసాద్ ఇటీవలే పరమపదించగా, శుక్రవారం వారి నివాసం నందు బొమ్మ సత్య ప్రసాద్ పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్.ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని,ఈ కష్టకాలంలో ఆ భగవంతుడు కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా, ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అలసిన పల్లెలో అలుగు పారే సందడి.. చేపల వేటలో గ్రామీణుల సంబరం!

### -పల్లె సీమల్లో పండుగ వాతావరణం - కాలవల్లో వలలు విసిరి చేపలు పడుతున్న యువత

**నిజామాబాద్ రూరల్ సిరికొండ , ఆగస్టు 07, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం లోని పరిసర గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, చెరువులు, కుంటలు నిండి 'అలుగు' (మత్తడి) పారడంతో పల్లెటూర్లలో పండుగ వాతావరణం నెలకొంది. చెరువుల నుండి అలుగు గుండా ప్రవహించే నీటి ప్రవాహంలో చేపలు పట్టుకునేందుకు గ్రామీణులు, ముఖ్యంగా యువత భారీగా తరలివస్తున్నారు. వర్షకాలంలో ప్రవహించే నీటిలో చేపలు ఉరకలు వేస్తుంటాయి. ఈ సమయంలో గ్రామాల్లోని గట్లకు, కాలవలకు చేరుకుని వలలు (వల పరిచి) వేస్తూ సరదాగా చేపలు పట్టడం పల్లెటూరి సంస్కృతిలో ఒక భాగం. ఉదయం నుంచే గుంపులు గుంపులుగా చేరి, దోమతెర వలలు, విసురు వలలతో నీటి ప్రవాహంలో చేపలను పడుతూ సందడి చేస్తున్నారు.రూచికి సాటిలేని 'నల్లచేపల' వంటకం!ఇలా స్వచ్ఛమైన ప్రవాహ నీటిలో దొరికే చేపల రుచి అమోఘం. రోజంతా కష్టపడి లేదా సరదాగా పట్టిన చేపలను ఇళ్లకు తీసుకెళ్లి, పల్లెటూరి స్టైల్‌లో కట్టెల పొయ్యిపై కారంగా నాటు చేపల కూర వండుకోవడం అక్కడ ఒక ప్రత్యేక ఆనందం. "చెరువు అలుగు పారినప్పుడు పట్టిన చేపల కూర రుచే వేరు, కుటుంబమంతా కలసి తింటే ఆ మజానే వేరు" అని స్థానిక గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉపాధికి.. ఉత్సాహానికి చిహ్నం:ఈ అలుగు నీటి చేపల వేట కేవలం వినోదానికే పరిమితం కాకుండా, ఎందరో పేద కుటుంబాలకు ఆనాటి ఆహార అవసరాలను తీర్చే ఉపాధిగానూ ఉపయోగపడుతోంది. ఏది ఏమైనా, వర్షాకాలంలో అలుగు పారడం అంటే పల్లెల్లో నీటి కళ రావడమే కాకుండా, గ్రామాల్లో ఐక్యతను, సంస్కృతిని ప్రతిబింబించే సందడిని నింపుతోంది.





## ఉద్ధృతంగా ప్రవహించిన దొండ్లవాగు రాకపోకల అంతరాయం

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 07, నేటి శుభోదయ :** మండల కేంద్రమైన సిరికొండలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి దొండ్లవాగు ఉద్ధృతంగా పొంగిపొర్లుతోంది. వర్షపు నీరు భారీగా వచ్చి చేరడంతో శుక్రవారం ఉదయం సిరికొండ కమాన్ నుండి సత్యశోధక్ పాఠశాల పరిసర ప్రాంతాల వరకు రోడ్డుపై వరద నీరు వేగంగా ప్రవహించింది.వాగు ఉద్ధృతితో పాటు కల్వర్టు వద్ద భారీగా కట్టెలు, చెత్తాచెదారం అడ్డుపడటంతో వరద నీరు రోడ్డుపైకి చేరింది. ఫలితంగా శుక్రవారం ఉదయం 7.30 గంటల వరకు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి, ప్రయాణికులు, స్థానికులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ శోభన్, స్థానిక గ్రామస్థులతో కలిసి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. కల్వర్టుకు అడ్డంగా పడిన చెత్తను, కట్టెలను స్వయంగా తొలగించి నీటి ప్రవాహానికి మార్గం సుగమం చేశారు.ఈ భారీ వర్షం వల్ల పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు నీటమునిగాయి. నిలిచిపోయిన వరద నీటి వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారు స్పందించి నష్టాన్ని అంచనా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిదంగా ఈ ప్రదేశంలో బ్రిడ్జి ని నిర్మించాలని వాహన దారులు ప్రజలు కోరుతున్నారు



## బొమ్మ సత్య ప్రసాద్ కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** బొమ్మ విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ సత్య ప్రసాద్ అనారోగ్యంతో పరమాపదించారు.వారి పార్థివదేహాన్ని శుక్రవారం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్య ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

## బీజేపీ 'చాయ్ పే చర్చ'.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమావేశం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 07, నేటి శుభోదయ :** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'చాయ్ పే చర్చ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఒకచోట చేరి తేనీరు సేవిస్తూ పార్టీ సంస్థాగత విషయాలపై విస్తృతంగా చర్చించారు.బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం మరియు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ప్రభాకర్, యువ మోర్చా అధ్యక్షుడు మధు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మండల, గ్రామ కమిటీల నిర్మాణం కొరకు ఇంచార్జీల నియామకం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడి భవన్ లో ఏర్పాటు చేసీన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ మాట్లాడారు. ఏ ఐ సి సి సంఘటన్, సృజన్, అభియాన్ ప్రక్రియలో భాగంగా టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఆగష్టు 15 లోపు మండల, గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి చేయవలసి ఉన్న నేపథ్యంలో సంబంధిత మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకొని కమిటీలను పూర్తి చేయుటకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులను ఇంచార్జిలుగా నియమించి వారితో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమావేశాని శుక్రవారం ఏర్పాటుచేసి దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా కమిటీల నిర్మాణం అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని పూర్తి చేయాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మి నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, రామసహాయం హరితరెడ్డి, కమటాల రేణుక, బచ్చలకూర నాగరాజు, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్,కంచర్ల వెంకటనర్సయ్య,పులిబండ్ల చిట్టిబాబు, దామా స్వరూప, గాదె ఝాన్సీ, షేక్ మస్తాన్,మద్దినేని రమేష్,కిలారు వెంకటరమణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, షేక్ యాసిన్,పంది రాజు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పాము కాటు పట్ల అప్రమత్తత అవసరం

### : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు



**ఖమ్మం,ఆగస్టు 07, నేటి శుభోదయ :** జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాము కాటు ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నాయి. వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా పాములు, ఇతర విష కీటకాలు తమ బొరియలు, నివాసాల నుండి బయటకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు, పొలం పనులు చేసే కూలీలు పాము కాటు పట్ల అ ప్రమ త్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు సూచించారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో పాము కాటుకు ఇచ్చే నిరోధక ఇంజక్షన్, తగినంత అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు, పొలం పనులు చేసే కూలీలు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా కాళ్లకు చెప్పులు ధరించడం,పొలాల్లో పనులు చేసేటప్పుడు, గడ్డి కోసేటప్పుడు తప్పనిసరిగా కాళ్లకు ఎత్తైన బూట్లు, చేతులకు తొడుగులు ధరించాలి,చీకటి వేళల్లో లేదా రాత్రి పూట పొలాలకు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టార్చ్ లైట్ ఉంచుకోవాలి, కర్రతో శబ్దం చేయడం,దట్టమైన గడ్డి, చెత్తాచెదారం లేదా పొదలు ఉన్న ప్రాంతాల్లో నడిచేటప్పుడు కర్రతో నేలపై తడుతు శబ్దం చేస్తూ ముందుకు సాగాలి, శబ్దానికి పాములు దూరంగా వెళ్లిపోతాయి. చేతులు నేరుగా పెట్టకపోవడం, రాతి గుట్టలు, చెట్ల తొర్రలు, బొరియలు లేదా పాత సామగ్రి ఉన్న ప్రదేశాల్లో ఆలోచించకుండా నేరుగా చేతులు పెట్టకూడదు. ఇంటి పరిసరాల పరిశుభ్రత, నివాస ప్రాంతాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, పొదలు, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి,ధాన్యం నిల్వలు ఉన్న చోట ఎలుకలు చేరకుండా చూసుకోవాలి, ఎందుకంటే ఎలుకల కోసం పాములు వచ్చే అవకాశం ఎక్కువ,పాము కాటుకు గురైతే భయం వద్దు,పాము కాటుకు గురైన వ్యక్తి భయాందోళనకు గురికాకుండా ధైర్యం చెప్పాలి. భయపడటం వల్ల గుండె వేగం పెరిగి విషం వేగంగా శరీరమంతా వ్యాపిస్తుంది,కదలికలు నిలిపివేయాలి,కాటు వేసిన చేయి లేదా కాలును ఎక్కువగా కదల్చకుండా నిశ్చలంగా ఉంచాలి. నాటు వైద్యం చేయవద్దు,మంత్రాలు, మూలికలు లేదా నాటు వైద్యం నమ్మి కాలాన్ని వృథా చేయకూడదు, కోతలు పెట్టకూడదు కాటు వేసిన చోట కత్తితో కోయడం, నోటితో విషాన్ని పీల్చే ప్రయత్నం,చేయడం లేదా రక్తం సరఫరా ఆగిపోయేలా గట్టిగా కట్టు కట్టడం వంటివి చేయకూడదు,వెంటనే ఆసుపత్రికి తరలించాలి,బాధితుడిని వీలైనంత త్వరగా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గానీ, ప్రభుత్వ ఆసుపత్రికి గానీ తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలి.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాము కాటుకు అవసరమైన ఉచిత వైద్యం మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కోరారు.

## గార్లబడ్డు నర్సరీలో మొక్కల పరిశీలన

### -అధికారుల బృందం మొక్కల పెంపకంపై పరిశీలన



**ఏన్కూర్, ఆగస్టు 07, నేటి శుభోదయ :** గార్లఒడ్డు గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ ప్లాంటేషన్‌లో పెంచుతున్న మొక్కలను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్, డీఎల్‌పీవో, ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం తదితర అధికారులు నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణ, నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సరీలో మొక్కల అభివృద్ధి, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలను సమర్థవంతంగా సంరక్షించి, నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గార్లఒడ్డు గ్రామ సర్పంచ్ భూక్యా నర్సి, లాలూ నాయక్ ఉపసర్పంచ్ శివలంకి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు భూక్యా లాలు, మాజీ ఎంపీటీసీ పేలప్రోలు వరశంకర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్ అసిస్టెంట్ భూక్య ఆనందరావు, వార్డు సభ్యురాలు డి. జ్యోతి తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

- మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ
- ఆరో వార్డులో అభివృద్ధి పనులు పరిశీలన





**వైరా, ఆగస్టు 07, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి ప నులువేగ ంగాకొన సాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ 6వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ పనులకు కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కాపు చంద్రకళ మాట్లాడుతూ 20 వార్డుల్లో కూడా 20 కోట్లతో అభివృద్ధి ప నుల కుశ్రీకార ం చుడుతున్నామ ని అందులో భాగంగా ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు కు ఎస్టిమేషన్ జరగబోతున్నాయని వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపించటమే ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## దేశం స్వాతంత్ర పోరాటంలా మరో పోరాటానికి సిద్ధం కావాలి

- టియుసిఐ నిజామాబాద్ రూరల్ ప్రధానకార్యదర్శి ఆర్ రమేష్ పిలుపు
- స్వాతంత్ర పోరాటంలా దేశ రక్షణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని



**నిజామాబాద్ రూరల్ సిరికొండ,ఆగస్టు 07, నేటి శుభోదయ :** సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామం లో శుక్రవారం నాడు టియుసిఐ, ఎస్ కేఎం, ఏఐయుకేఎస్, ఏఐపీకేఎంఎస్, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 10 నాడు రైతు, కూలీ, కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే దేశవ్యాప్త 'జైల్ భరో ' కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ★ట్రేడ్ యూనియన్ సెంటర్ అప్ ఇండియా (టియుసిఐ ) నిజామాబాద్ రూరల్ ప్రధానకార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతూక్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి నెట్టివేసే విధంగా అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ వంటి దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (FTAలు) కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కనీస మద్దతు ధర (MSP)కు చట్టబద్ధ హామీ కల్పించాలి. రైతులపై పెరుగుతున్న అప్పుల భారాన్ని తొలగించేందుకు సమగ్ర రుణ విమోచన చట్టం తీసుకురావాలి.రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలి. పంటల నష్టాల సమయంలో రైతులకు నిజమైన రక్షణ కల్పించే విధంగా పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడేలా పునర్వ్యవస్థీకరించాలి.అలాగే రైతులు, ఆదివాసీలు, భూమిలేని పేదల హక్కులను పరిరక్షించే 2013 భూ సేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం–2006, కౌలు రైతుల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాము. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ,వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 10 తేదీ నాడు జరిగే జైలు భరో కార్యక్రమాన్ని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు బి కిషోర్, ఎం సాయిరెడ్డి, టియుసిఐ నాయకులు ఎస్ కిషోర్, రైతు, కార్మిక సంఘాల నేతలు పీ ఎల్లయ్య, గుద్దేటి రాజు, ఎస్ కే రపిక్, ఇస్త్రీ గాంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యార్థుల సమస్యలే

- వెంటనే పీఆర్సీ విడదల చేయాలి
- సమస్యలు పరిష్కరించకపోతే పోరాటానికి సిద్ధం
- ఖమ్మం జిల్లా యుఎస్ పిసి ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ రంజాన్, అజ్మీరా భావసాన్



**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా ఉపాధ్య సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని మధ్యాహ్నం నిరసన ప్రదర్శన చేయాలని పిఆర్సి ఇచ్చేవరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యు ఎస్ పి సి ఇచ్చినటువంటి దశల వారి పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా యు ఎస్ పి సి స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమాలు విజయవంతం కావాలని వాళ్ళ డిమాండ్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఖమ్మం జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షులు కె మార్క్ సంఘీభావం తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగానికి సంబంధించినవేనని, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంతృప్తిగా పనిచేయాలంటే సమస్యలన్నీ పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ముఖ్యమంత్రి చెప్పినట్లు, విద్యారంగ సమస్యలపై ఐక్యంగా కొట్లాడాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల పట్ల అవగాహన లేకుండా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఏర్పడిందన్నారు. హేతుబద్ధీకరణ జిఓ 25 ను హేతుబద్ధంగా సవరించాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనల సంక్షోభం పరిష్కారానికి చొరవ చూపాలని, డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, వాటిని రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ అమలు గడువు ముగిసి మూడేళ్ళు అవుతున్నా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఆరు వాయిదాల కరువుభత్యం విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల విడుదలలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని అన్ని హాస్పిటల్స్ లో సమర్థవంతంగా అమలు చేయటానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవాలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం 1,80,000, ఖర్చు పెడుతున్నామని మరొక మారు ప్రతి సంవత్సరం 80,000 రూపాయల ఖర్చు పెడుతున్నామని వివిధ వేదికలలో వివిధ రకాలుగా తెలపడం శోచనీయమన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7 శాతం లోపు బడ్జెట్ కేటాయించడం వలన ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అనడం విడ్డూరం అని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే విధానం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ఊతం ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు. నూతన విద్యా విధానం 2020 ని అమలు చేయడం వలన దేశవ్యాప్తంగా ఇప్పటికి 93 వేల పాఠశాలలో మూతపడ్డాయి అన్నారు. భవిష్యత్తులో నూతన విద్యా విధానం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తే మరిన్ని పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని అన్నారు.జిఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మర్చిపోయిందని, తాత్కాలిక ఉపశమనంగా ఇచ్చిన జిఓ 190 అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, గురుకులాలు, కెజిబివి, మోడల్ స్కూల్స్,గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకులాల మాదిరిగా మహాత్మ జ్యోతిబా పూలే గురుకులాల టైం టేబుల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు అంగోత్ భావసాన్ మాట్లాడుతూ టెట్ నిర్వహణకు సంబంధించి రెండు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి టెట్ కు సంబంధించి ఎన్సిటీఈ అనుమతి తో సబ్జెక్ట్ ల వారిగా ప్రత్యేకంగా టెట్ ను నిర్వహించాలన్నారు. సర్వీస్ లో ఉన్న టీచర్లకు సర్వీస్ వెయిటేజ్ తో టెట్ కు మార్కులను కలపాలని సూచించారు.2009 విద్యా హక్కు చట్టం అమలు కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరించి పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సంబంధించి హైకోర్టులో వేసినటువంటి లీవ్ పిటిషన్ ను వెంటనే వెనక్కి తీసుకొని పాత పెన్షన్ అమలు చేయాలి డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డిఎ ల పై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకొకపోతే యుఎస్పిసి ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదినేని నరసింహారావు, కె వి ఎల్ నరసింహారావు, కట్టారు శ్రీనివాసరావు , యన్ శ్రీనివాసరావు , కె.రమేష్, జి వెంకటేశ్వరరావు , చింతల రాంబాబు, సిహెచ్ రాజేశ్వరి, భోజడ్ల మాధవి, సూరంపల్లి అంజనా దేవి , వనమా శైలజ , కె భాగ్యలక్ష్మి , లక్కినేని శ్రీలత ,లలిత ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి నియోజకవర్గమే అయినా తల్లాడకు తీరని కష్టాలు

- విద్య, వైద్యం కోసం ప్రజల పోరాటం
- విద్యార్థుల పాలిట శాపంగా మారిన జూనియర్, డిగ్రీ కళాశాలల
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రోగుల అరిగోస
- ప్రజాప్రతినిధులు స్పందించేది ఎప్పుడు...?




**ఖమ్మం,ఆగస్టు 07, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో అత్యంత కీలకమైన సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండలం ప్రస్తుతం తీవ్రమైన సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది.సత్తుపల్లి నియోజకవర్గం నుంచి రాష్ట్ర కేబినెట్‌లో ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా, స్థానిక శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) స్వయంగా ఉన్నత విద్యావంతురాలు, వైద్యురాలు (డాక్టర్) అయినప్పటికీ, తల్లాడ మండల ప్రజల కనీస అవసరాలైన ఉన్నత విద్య, మెరుగైన వైద్యం వంటి రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.--- విద్యార్థుల పాలిట శాపంగా మారిన జూనియర్, డిగ్రీ కళాశాలల లేమితల్లాడ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ఇక్కడి పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారింది. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పై చదువుల కోసం ప్రతిరోజూ సుమారు 36 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మం నగరానికి ప్రయాణించాల్సి వస్తోంది. ఉదయాన్నే బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండటం, ఆర్టీసీ బస్సుల్లో రద్దీ కారణంగా సమయానికి కళాశాలలకు చేరుకోలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు సుదూర ప్రాంతాలకు వెళ్లలేక, ప్రైవేట్ కళాశాలల ఫీజులు భరించలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మండలం కీలకమైన ప్రాంతం అయినప్పటికీ, విద్యార్థులు పై చదువుల కోసం సత్తుపల్లి, ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఎటు వెళ్లాలన్నా గంటల తరబడి బస్సుల్లో ప్రయాణించి చదువుకోవాల్సి వస్తోంది.అదేవిధంగా, తల్లాడలోని గ్రంథాలయం చిన్నదిగా ఉండటమే కాకుండా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు అక్కడికి వెళ్లేందుకు భయపడుతున్నారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తారని తల్లిదండ్రులు కోరుతున్నారు.తల్లాడ కేంద్రంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆధునిక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.--- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రోగుల అరిగోసతల్లాడ మండల పరిధిలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజల ఆరోగ్య అవసరాల కోసం కేవలం 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ఆస్పత్రికి ప్రతిరోజూ వివిధ వ్యాధులతో 100 నుంచి 150 మంది వరకు ఓపీ రోగులు వస్తుంటారు. కనీస మౌలిక వసతులు, సరిపడా పడకలు లేకపోవడంతో రోగులు వరండాల్లో, నేలపై కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినా లేదా మెరుగైన వైద్యం అవసరమైనా ప్రజలు తప్పనిసరిగా ఖమ్మం ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. స్థానిక ఎమ్మెల్యే వైద్యురాలు అయినప్పటికీ ఈ ప్రాంత వైద్య సమస్యలను పరిష్కరించలేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి, అవసరమైన మౌలిక వసతులు, నిపుణులైన వైద్యులను నియమించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.--- ప్రజాప్రతినిధులు స్పందించేది ఎప్పుడు?సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహించడం, స్థానిక ఎమ్మెల్యే ఉన్నత విద్యావంతురాలు, వైద్యురాలు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలు ఆశించినా, ఆ ఆశలు నెరవేరలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి తల్లాడ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆధునిక గ్రంథాలయాన్ని మంజూరు చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. తల్లాడ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, తమ సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## "డిగ్రీ విద్య కీలకమైన దిక్సూచి "

### -ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** డిగ్రీ విద్య విద్యార్థి దశలో కీలకమైనదని జీవితం లో స్థిరపడటానికి దిశా నిర్దేశం చేసే దిక్సూచిగానిలుస్తుందని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి విద్యార్థులకు సూచించారు.గత రెండు రోజులుగా ఐ.క్యూఏసి ఆధ్వర్యంలో ఈ వార్షిక విద్యా సంవత్సరం లో వివిధ విభాగాల్లో డిగ్రీ లో చేరిన విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. కళాశాల వార్షిక విద్యాత్మక కార్యక్రమాల తీరుతెన్నులు సిలబస్ , సెమిస్టర్ పరీక్షల విధానం , విద్యార్థి కేంద్రంగా నిర్వహించే ప్రత్యేక సృజనాత్మక కార్యక్రమాల స్వరూప స్వభావాలు లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, సామాజిక సేవలు.ఎన్.సి.సి , కళాశాలలో గల మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ఆర్ట్స్ సైన్స్ కామర్స్, కంప్యూటర్స్ వివిధ విభాగాధిపతులు, విషయ నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.క్రమశిక్షణతో సమయపాలన చదువే లక్ష్యంగా నిరంతర అధ్యయనం తో రాణించాలని సూచించారు.కార్యక్రమంలో సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, ఎగ్జామ్స్ కంట్రోలర్ రమా సత్యవతి, లైబ్రేరియన్ డా.విజయ్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకన్న,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్, ఎన్.ఎస్.ఎస్ పి.ఓలు డా.పిచ్చయ్య,ధర్మయ్య వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ ఎంపీపీ కార్యాలయంలో సీఈఓ సెర్ప్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 07, నేటి శుభోదయ :**
సిరికొండ మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలో సీఈఓ సెర్ప్ (CEO SERP) గారి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ కాన్ఫరెన్స్‌కు సెర్ప్ ఉన్నతాధికారులు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో పాటు సిరికొండ ఎంపీడీఓ, ఎంపీఓ మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.సమీక్ష సందర్భంగా సెర్ప్ సీఈఓ గారు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న అర్హులందరికీ పారదర్శకంగా అందాలని సూచించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకుంటూ, నిబంధనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, అభివృద్ధి లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సమీక్షలో స్పష్టం చేశారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో దోమల నివారణపై గ్రామస్థులకు అవగాహన





**వికారాబాద్, 07 ఆగస్టు , నేటి శుభోదయ :**
వికారాబాద్: వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు కొత్తగడి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్లు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు దోమల నియంత్రణపై సూచనలు అందించారు.ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ నీరు దోమల పెరుగుదలకు అనుకూలంగా మారి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులకు కారణమవుతుందని గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, దోమల లార్వాలు ఉన్న వనరులను తొలగించారు. అవసరమైన ప్రాంతాల్లో టెమిఫాస్ స్ప్రే చేసి దోమల నివారణ చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సవ్యసాచి, వికారాబాద్ సబ్ యూనిట్ అధికారి టి. గొంగడయ్య, కొత్తగడి యూపీహెచ్‌సీ పబ్లిక్ హెల్త్ నర్స్ అనిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## న్యూ నాగార్జున హై స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు







**వికారాబాద్ ఆగస్టు 07, నేటి శుభోదయ :**
వికారాబాద్: న్యూ నాగార్జున హై స్కూల్‌లో బోనాల పండుగను శుక్రవారం సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సమక్షంలో వేడుకలను వైభవంగా నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో బోనాలను సమర్పించి అమ్మవారిని ప్రార్థించారు. పాఠశాల ఆవరణలో భక్తిమయ వాతావరణం నెలకొనగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. బోనాల వంటి సాంప్రదాయ పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలశ్రీ, విజయేందర్ రెడ్డి, బాబురావు, రవి, లాలూ ప్రసాద్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయండి : ఎస్. నవీన్ రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు, హమాలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెంలో గురువారం నిర్వహించిన హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక విధానాలు కార్మికుల హక్కులను బలహీనపరిచేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా పని గంటలు పెంచడం, ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం, యాజమాన్యాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కాంట్రాక్ట్ విధానాన్ని విస్తరించడం, అసంఘటిత రంగ కార్మికులను నిర్లక్ష్యం చేయడం వల్ల కోట్లాది మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం, కనీస వేతనాల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం, సామాజిక భద్రత, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి హక్కులను అసంఘటిత రంగ కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. హమాలీల హక్కుల సాధనతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో ప్రతి హమాలీ, కార్మికుడు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, జె. మంగమ్మ, కొమ్ము రాంబాబు, ఉదయ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోల్పోయిన బొజ్జమ్మకు న్యాయం జరగాలి

**: మోసపోయిన వృద్ధురాలి ఆవేదన!**






**తలకొండపల్లి, ఆగస్టు 07, నేటి శుభోదయ :** కంటికి రెప్పలా చూసుకుంటారని నమ్మితే.. నట్టేట ముంచారు! వృద్ధాప్యంలో అండగ ఉంటారనుకుంటే..ఆస్తిని కాజేసి అన్యాయం చేశారు! కన్నకూతురు,మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలని రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ భూమిని, ఓ మనవడి భార్య గుట్టుచప్పుడు కాకుండా తన పేరిట మార్చేసుకున్న ఉదంతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలుగుచూసింది.బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నమ్మకమే శాపమైంది!వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ, భర్త వెంకటయ్యల పెద్ద కుమార్తె కలమ్మ కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించింది.ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు (నలుగురు సంతానం) ఉన్నారు. తల్లిలేని ఆ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే తన చిన్న కుమార్తె నాగమణి, మనవరాళ్లు పద్మ, రజిత, మనవళ్లు శేఖర్, రవిలు వృద్ధాప్యంలో తనను బాగా చూసుకుంటారని బొజ్జమ్మ నమ్మింది. ఆ నమ్మకంతోనే తన పేరుపై ఉన్న సర్వే నంబర్ 54 లోని 8 ఎకరాల పట్టా భూమిని వారందరికీ గిఫ్ట్ డీడ్ ద్వారా రాసిచ్చింది.తెలియకుండా రిజిస్ట్రేషన్..విక్రయాలు!అయితే, బొజ్జమ్మ నమ్మకాన్ని చిన్న మనవడు రవి భార్య సునీత వమ్ము చేసింది.వృద్ధురాలికి తెలియకుండానే ఆ 8 ఎకరాల భూమిని పూర్తిగా తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంది.అంతటితో ఆగకుండా అందులో కొంత భూమిని అప్పటికే విక్రయించేసింది.అంతేకాకుండా, పెద్ద మనవడు శేఖర్ పేరుపై ఉండాల్సిన భూమిని కూడా తన పేరిట మార్చుకుని, విక్రయించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని బాధితురాలు ఆరోపించింది.అధికారులు స్పందించి న్యాయం చేయాలి!తన ఆస్తి తన పిల్లలందరికీ సమానంగా దక్కాలనే ఉద్దేశంతోనే ఇచ్చానని, కానీ ఇలా మోసపూరితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం అన్యాయమని బొజ్జమ్మ కన్నీరుమున్నీరైంది. తన కుమార్తె నాగమణి, మనవరాళ్లు పద్మ, రజితలకు ఈ భూమిలో సమాన హక్కులు, భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేస్తోంది. తన అనుమతి లేకుండా అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్లు, విక్రయాలపై ఉన్నతాధికారులు చట్టపరంగా సమగ్ర విచారణ జరపాలని వేడుకుంటోంది. తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని, తన భూమిని తనకు లేదా తన చట్టబద్ధమైన వారసులకు అప్పగించి న్యాయం చేయాలని అధికారులను కోరుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు రైతులు, బొజ్జమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని జంగాల కాలనీ

- **విద్యుత్ స్తంభాలు, రోడ్ల కోసం ఎదురుచూపులు.**
- **బురద రోడ్డులో వరి నాట్లు వేసి నిరసన**
- **హామీలు ఇచ్చారు మరిచారు**







**ఏన్కూరు, ఆగస్టు 07, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంలోని జంగాల కాలనీలో సుమారు 100 పైగా కుటుంబాలు వారు జీవనం సాగిస్తున్నారు. గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ ఇప్పటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ హామీలు ఇస్తున్నారు తప్ప ఒరిగేది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ స్తంభాలు, రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారని, ఎన్నికలు ముగిసిన వెంటనే తమ సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఎన్నికల సమయంలో ఓట్లు అయిన వెంటనే అసలు మా కాలనీ గుర్తుకు రాదు అంటూ వాపోయారు. మా ఓట్లు కావాలి కానీ మా బాగోగులు అక్కర్లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు.కాలనీలో సరైన రహదారి లేకపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయని తెలిపారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇదే బురద రోడ్లపై నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మరోవైపు కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లోనే జీవనం సాగించాల్సి వస్తోందని, పాములు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు.వెనుకబడిన జంగాల సామాజిక వర్గానికి చెందిన వారు కావడం వల్లే తమ కాలనీ వాసులు అభివృద్ధికి నోచుకోవడం లేదని కార్మిక సంఘం నాయకులు ఇటికాల లెనిన్ ధ్వజమెత్తారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు.కాలనీలో తక్షణమే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులను నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను ఆయన కోరారు.బురద రోడ్డులో వరి నాట్లు వేసి కాలనీ వాసులు బురద రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కాలనీ వాసులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి జంగాల కాలనీకి విద్యుత్ స్తంభాలు, రహదారులు ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026

**- సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026**




**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026 పోటీలలో పాల్గొని అండర్-14 కుమిటే బాలుర విభాగంలో టి.రోహిత్ (బంగారు పతకం), కె.కౌశిక్ గౌడ్ (కాంస్య పతకం), అండర్-12 కుమిటే బాలుర విభాగంలో యస్.కె.ఉబెద్ (బంగారు పతకం), అండర్-12 కటా బాలుర విభాగంలో ఎన్.పృథ్వీరాజ్ (కాంస్య పతకం), ఈ.సంజయ్ (రజత పతకం), అండర్-10 కటా బాలుర విభాగంలో ఎన్.మహద్యుత్ సాయి (కాంస్య పతకం)తో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ టోఫీ-2026 ను స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు వారి అత్యుత్తమ పదర్శనతో కైవసం చేసుకోవటం జరిగింది. స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి టోఫి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. 14, 12, 10 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో సౌత్ ఇండియ, ఆసియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ టోఫీల విజేతలు కావడం గొప్ప విశేషం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ది చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

## కాన్సర్ ను నిరోదించేందుకే హెచ్ పి వి వ్యాక్సిన్

- **యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ దేవిశ్రీ**
- **నయబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఉచిత హెచ్ పి వి వ్యాక్సినేషన్**



**ఖమ్మం, ఆగస్టు 07, నేటి శుభోదయ :** క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిరోదించేందుకే హెచ్పీవీ వ్యాక్సిన్‌ను ఇస్తున్నట్టు యూపీహెచ్సీ వెంకటేశ్వర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ తెలిపారు. శుక్రవారం నాయబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14 ఏళ్ళు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేశారు. బాలికల్లో భవిష్యత్తులో గర్భశాయ క్యాన్సర్ రాకుండా నిరోధించిందానికే ఈ వ్యాక్సిన్ ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర ఐ ఏ ఎస్ ఆదేశాలమేరకు జిల్లా వైద్యాధికారి డి రామారావు పర్యవేక్షణలో ఈ కారక్రమం అమలుజరుగుతుందన్నారు. అధికారికంగా ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నప్పటికీ దీనిపై కొంత మంది అపోహలు, అనుమానాలు వ్యక్తంచేస్తున్నారని పేర్కొంటూ దానిని తీవ్రంగా ఖండించారు. దీనివల్ల ఎలాంటి చెడు ప్రభావాలు ఉండవని, అర్హులైన ప్రతీ బాలికలకు వ్యాక్సిన్ వేస్తున్నామని ఇందుకోసం తాము అన్ని పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి పాఠశాలల యాజమాన్యాలు, తల్లి, దండ్రులు బాధ్యత తీసుకోవాలని ప్రతీఒక్కరూ సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషిచేయాలని కోరారు. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం డాక్టర్ దేవిశ్రీ విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది, పిల్లల కుటుంబసభ్యులకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమంపైన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దేవిశ్రీ తోపాటు సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ ఉషారాణి, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు ఎం గురవమ్మ, ఏ ఎన్ ఎం లు వి శారద, కోట ప్రసన్న, బి సంధ్య, ఎస్ కె రహీంబి, తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- **మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



**కేశంపేట, ఆగస్టు 07, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన దావీద్ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుడి కుటుంబానికి తన వంతు సానుభూతిగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ జెడ్పిటిసి చేసిన ఈ ఆర్థిక సహాయానికి గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు, కావలి బాబు, డానియల్, విజయ్ కుమార్, నరసింహ, బోడ మల్లేష్, ఆశీర్వాదం, కావలి మహేష్, రాజు తదితర గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కరించాలి.

### -నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ఏన్కూర్, ఆగస్టు 07, నేటి శుభోదయ :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరై ,నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాల నందు జరిగిన నిరసన ప్రదర్శనలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ....ప్రభుత్వం వెంటనే పిఆర్సీని ప్రకటించాలని, పెండింగ్ డీఏలను,బిల్లులను విడుదల చేయాలని, సక్రమంగా హెల్త్ కార్డులను అమలు చేయాలని, గురుకుల,కేజీబీవీ, యుఅర్ఎస్,మోడల్ స్కూల్స్,ఎయిడెడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, టిఆర్టి ల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు నష్టదాయకంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరారు.ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్ మూడ్ పుల్లయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి కే.శ్యామల, ఎం.చంద్రరావు, పి.శ్రీనివాస్, వి.రమేష్, బి.సింగ్య, జే. నాగేశ్వరరావు, బి.సక్రాం, డి. వెంకటరమణ, హర్యా నాయక్,ఉషశ్రీ, నలిని,కపూర్య,వీరు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు అమృతాహారం....

## మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి

**శామీర్ పేట,ఆగస్టు 7, నేటి శుభోదయ :** ప్రతి శిశువుకు తల్లిపాలే ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించి తొలి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే అందించడం ప్రతి తల్లి బాధ్యత అని అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మెడిసిటీ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చైర్పర్సన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించి శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. తల్లిపాల వల్ల తల్లుల ఆరోగ్యం కూడా మెరుగుపడి అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశం తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించి ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు




అందించడమేనని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, సమాజంలోని ప్రతి ఒక్కరూ తల్లిపాలను ప్రోత్సహించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం వైద్య నిపుణులు తల్లిపాల ప్రాధాన్యం, శిశు సంరక్షణ, మాతృ ఆరోగ్యంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మెడిసిటీ నర్సింగ్ కళాశాల అకాడెమిక్ డైరెక్టర్ డా. సి. మల్లికార్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. హైమావతి, వైస్ ప్రిన్సిపాల్ డా. బ్యూలా జానెట్, అసోసియేట్ ప్రొఫెసర్ అజిత్ కిరణ్, అధ్యాప



కులు, గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.స్థానికులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణలో 95-95-99 లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం

- **హెచ్ఐవీ నివారణ సేవలు మరింత బలోపేతం చేయాలి : అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**మేడ్చల్ మల్కాజిగిరి,ఆగస్టు 7, నేటి శుభోదయ :** హెచ్ఐవీ నియంత్రణలో జాతీయంగా నిర్దేశించిన 95–95–99 లక్ష్యాలను నిర్ణీత గడువులో సాధించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, ఆరోగ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం అమలుపై శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో హెచ్ఐవీ నివారణ, నియంత్రణ, పరీక్షలు, చికిత్స సేవల పురోగతిని సమీక్షించిన ఆయన, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మంది తమ ఆరోగ్య స్థితిని తెలుసుకునేలా చేయడం, నిర్ధారణ పొందిన వారిలో 95 శాతం మందిని యాంటీరెట్రోవైరల్ చికిత్సలో చేర్చడం, చికిత్స పొందుతున్న వారిలో వైరల్ నియంత్రణ సాధించేలా చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు.హెచ్ఐవీ పరీక్షల సేవలను మరింత విస్తరించి, కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో ఏఆర్టీ కేంద్రాలకు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. వైరల్ లోడ్ పరీక్షలు, ఫాలోఅప్ సేవలు, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమగ్ర వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఐసీటీసీలు, ఏఆర్టీ కేంద్రాలు, జిల్లా హెచ్ఐవీ కేర్ యూనిట్ సేవలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.జిల్లాను ప్రస్తుతం ఉన్న 'సక్షమ్' కేటగిరీ నుంచి 'సురక్షిత్' కేటగిరీకి తీసుకురావడానికి జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం, ఆరోగ్య శాఖ, ఐసీటీసీలు, ఏఆర్టీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ మాట్లాడుతూ, 95–95–99 లక్ష్యాలను విజయవంతంగా సాధించి జిల్లాను 'సురక్షిత్' కేటగిరీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి (ఎయిడ్స్, కుష్ఠు) డా. వై. శ్రీదేవి, డిషా ప్రోగ్రామ్ మేనేజర్ ఎం. సంజీవ్, డీఎండీవో కె. గణేష్, ఐసీటీసీ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 800 పంట కుంటలు గుర్తింపు

### -పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనేర్ విద్యాలత

**ఏన్కూర్, ఆగస్టు 7, నేటి శుభోదయ :** భూగర్భ జల మట్టాన్ని పెంచడంతోపాటు రైతుల సాగు అవసరాలను తీర్చేందుకు జిల్లా వ్యాప్తంగా సుమారు 800 పంట కుంటలను గుర్తించినట్లు పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విద్యాలత తెలిపారు. శుక్రవారం గార్ల ఒడ్డు,భగవాన్ నాయక్ తండా, అక్కినాపురం తండా గ్రామాలను పర్యటించి ఆమె పరిశీలించారు. అక్కినాపురం తండా గ్రామానికి చెందిన రైతు రాములతో మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృర్థం కాకుండా వీటిని నిలవ ఉంచుకోవాలని వాటి యొక్క ప్రయోజనాలను ఆమె వివరించారు. పంట కుంటల దరఖాస్తులను మరింత వేగవంతం చేసి ప్రోత్సహించాలని కోరారు. అనంతరం గార్ల ఒడ్డు గ్రామపంచాయతీ నర్సరీ ప్లాంటేషన్ను పరిశీలించారు .ఇందిరమ్మ ఇల్లు ప్రగతిపై పంచాయతీ



కార్యదర్శి సర్పంచ్ తో చర్చించారు. అనంతరం రేపల్లె వాడల్లో విలేజ్ ఆర్గనైజ్ భవనాన్ని పరిశీలించారు. వివిధ గ్రామపంచాయతీలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు ప్రగతి ని సమీక్షించారు .ఆమె సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ ,ఎంపిఓ జీవీఎస్ నారాయణ, ఎం ఏ ఓ నరసింహారావు, డి ఎల్ పి ఓ విజయలక్ష్మి , ఏపీ డి చలపతి, అడిషనల్ డిఆర్డిఓ పంచాయతీ కార్యదర్శులు



మౌనిక, బాలాజీ ,రాంప్రసాద్, విజయలక్ష్మి , కృష్ణ, గోపి వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కట్ట మైసమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం





**శామీర్పేట, ఆగస్టు 7, నేటి శుభోదయ :** ఇందిరా నెహ్రూ నగర్లోని కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి క ళ్యాణోత ్సవ ం శుక్రవారం అ ంగ ర ంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, ప్రజల సుఖశాంతి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో సుదామామ, శంకర్, నాగేష్ గౌడ్, విజయ్, లక్ష్మణాచారి, మహిళా నాయకులు లక్ష్మి , లలిత, కుసుమ, వరలక్ష్మి , జ్యోతి, కవితతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

## కలెక్టరేట్లో ఘనంగా బోనాల వేడుకలు







**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 7, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర పండుగగా నిర్వహించే బోనాల ఉత్సవాలను మేడ ్చల్– మ ల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని భువనేశ్వరీ మాత ఆలయంలో జరిగిన వేడుకల్లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పోతరాజులతో కలిసి డప్పు వాయిద్యాల నడుమ ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కార్యాలయం నుంచి ఆలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.వేడుకల్లో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు.

## 'సహచరి' సభ్యులకు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన



**నేరెడ్ మెట్ , ఆగస్టు 7, నేటి శుభోదయ :** నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయ క న గ ర్ అంబేడ్కర్ భవనంలో శుక్రవారం నిర్వహించిన "సహచరి" అవగాహన కార్యక్రమంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఈఓడబ్ల్యూ ఏసీపీ సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 'మీ సురక్ష' కార్యక్రమం ద్వారా మహిళలు, ప్రజల భద్రత కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. మారుతున్న సాంకేతికతతో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, ఓటీపీ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ పోలీసు సహాయం కోసం ఈఆర్ఎస్ఎస్ డయల్–112 సేవలను ఎలా వినియోగించుకోవాలో వివరించారు. అలాగే పోలీసు వ్యవస్థ పనితీరు, సమాజంలో "సహచరి" సభ్యుల బాధ్యతలు, పోలీసులతో సమన్వయం ద్వారా నేరాల నివారణలో పోషించాల్సిన పాత్రపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏసీపీ సత్తయ్యతో పాటు నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మొత్తం 68 మంది సహచరి సభ్యులు పాల్గొన్నారు.

## మాస్ స్పెక్ట్రోమెట్రీపై విద్యార్థులకు అవగాహన





**నేరెడ్ మెట్ , ఆగస్టు 7, నేటి శుభోదయ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరి రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'మాస్ స్పెక్ట్రోమెట్రీ' అంశంపై విస్తృతోపన్యాస కార్యక్రమం నిర వ్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ప్రణీత ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు మాస్ స్పెక్ట్రోమెట్రీపై సమగ్ర అవగాహన కల్పించారు.మాస్ స్పెక్ట్రోమెట్రీ ద్వారా రసాయన సమ్మేళనాల పరమాణు ద్రవ్యరాశి, నిర్మాణం, సమ్మేళనాల గుర్తింపు వంటి అంశాలను కచ్చితంగా విశ్లేషించవచ్చని డాక్టర్ ప్రణీత వివరించారు. ఆధునిక రసాయన శాస్త్ర పరిశోధనల్లో ఈ సాంకేతికతకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరిస్తూ, విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకుని నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అడవి రాజు మాట్లాడుతూ, నిపుణుల అనుభవాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య, పరిశోధనల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలు జి. స్వాతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ కె. హరితతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య వక్త డాక్టర్ జి. ప్రణీతను ఘనంగా సన్మానించారు..

## లాల్‌దర్వాజ బోనాలను తలపించిన త్రివేణి పాఠశాల బోనాల సంబరాలు







**ఖమ్మం,ఆగస్టు 7, నేటి శుభోదయ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలు చిన్నపాటి లాల్‌దర్వాజ బోనాల జాతరను తలపించాయి.బ్లూ, గ్రీన్, రెడ్, ఎల్లో హౌస్‌ల ఆధ్వర్యంలో నాలుగు బోనాలను సిద్ధం చేయగా, ప్రైమరీ, ఫౌండేషన్, ఇగ్నైట్, ఐఐటీ ఇంపాక్ట్ విభాగాల విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని పాల్గొన్నారు. పోతరాజుల వేషధారణలు, డప్పుల వాయిద్యాలు, జానపద నృత్యాలు, రంగం (భవిష్యవాణి) ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయంలో సమర్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని, ప్రపంచ స్థాయి విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థులు అలవరచుకోవాలని అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం త్రివేణి టాలెంట్ స్కూల్స్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్వో కాట్రగడ్డ మురళీ కృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని విద్యార్థుల్లో నాటేందుకు పాఠశాల చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రుల మరియు స్థానికుల ప్రశంసలు అందుకుంది.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### : ఏఓసీ సెంటర్ కమాండెంట్, ఆర్మీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బ్రిగేడియర్ శైలేంద్ర సింగ్









**నేరెడ్ మెట్ , ఆగస్టు 7, నేటి శుభోదయ :** విద్యార్థులు నాయకత్వం అంటే కేవలం హోదా కాదని, బాధ్యత, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ఇతరులకు ఆదర్శంగా నిలవడమే నిజమైన నాయకత్వమని ఏఓసీ సెంటర్ కమాండెంట్, ఆర్మీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బ్రిగేడియర్ శైలేంద్ర సింగ్ అన్నారు. ఆర్‌కే పురంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో 2026–27 విద్యాసంవత్సరానికి ఎన్నికైన విద్యార్థి నాయకత్వ మండలి బాధ్యతల స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన నాయకులకు బ్యాడ్జీలను ప్రదానం చేసి పదవీ ప్రమాణం చేయించారు.ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విభాగాలకు చెందిన విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చనా రాయ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసం, కరుణ, బాధ్యతాయుత దృక్పథంతో ముందుండి నడిపిస్తూ పాఠశాల విలువలు, సంప్రదాయాలను పరిరక్షించాలని సూచించారు. నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు తమ ప్రవర్తన, సేవాభావంతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బ్రిగేడియర్ శైలేంద్ర సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చనా రాయ్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విభాగాలకు చెందిన నూతన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ దిశ హాస్పిటల్లో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం







**ఖమ్మం, ఆగస్టు 7, నేటి శుభోదయ :** బిపి మండల్ కమిషన్ సిఫారసుల మేరకు1997 వీపీ సింగ్ ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాల్లో మొదటి సారి బిసి లకు రిజర్వేషన్లు 1997 ఆగస్టు 7 న ప్రవేశ పెట్టడం జరిగిందని అట్లాంటి స్ఫూర్తి దాయకమైన రోజు శ్రీ దిశ హాస్పిటల్స్ యాజమాన్యం వారు ఉచిత వైద్య, ఫైబ్రో స్కాన్, బిఎండి ఎముకల సాంద్రత తెలుసుకునే విలువైన పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రజలకు సామాన్యులకు ఎంతో అవసరమని సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు వెంకటవీరయ్య అన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యాన్ని వైద్యులను అభినందించారు. దిశ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత పరీక్షల వైద్య శిబిరాన్ని బిపి మండల్ చిత్ర పటానికి పూల మాల వేసి వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డిసిసిబి మాజీ చైర్మెన్ కురాకుల నాగభూషణం మాట్లాడుతూ బిసి లకు రిజర్వేషన్లు సాధించిన రోజు ఇలాంటి ఉచిత వైద్యాన్ని ఏర్పాటు చేసి పేదలకు సహాయం అందిస్తున్న శ్రీ దిశ హాస్పిటల్ ను అభివృద్ధిలోకి తీసుక రావాలని అందరూ సహకరించాలని అన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంతరలోజిస్ట్ సి కపిల్ తేజస్వి హైదరాబాద్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలు చాలా ఖరీదు కలిగినవి అని ఇలాంటి ఉచిత క్యాంప్ లో సామాన్య ప్రజలు ఉపయోగించుకోవాలి అని అన్నారు. రోజు రోజుకి మారుతున్న ఆహార అలవాట్లు వాటి ఫలితంగా లివర్ పేగులు జీర్ణ వ్యవస్థ చెడిపోవడం జరుగుతుందని అన్నారు. ప్రముఖ కీళ్లు ఎముకల వైద్య నిపుణులు డిఆర్ ఎల్ కిరణ్, డాక్టర్ క్రాంతి రనదేవ్ మాట్లాడుతూ ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సాత్విక పౌష్టిక ఆహారం తినాలని శుభ్రమైన గాలి నీరు వాతరణం లో జీవించాలని అన్నారు. మేనేజ్మెంట్ మేకల సుగుణారావు మాట్లాడుతూ శ్రీ దిశ హాస్పిటల్ కార్పొరేట్ వైద్యాన్ని సామాన్య ప్రజలకు అందించడమే ధ్యేయంగా ముందు కెళుతున్నామని అన్ని డిపార్ట్మెంట్స్ శ్రీ దిశ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు గుండెపాక నర్సయ్య ,స్వర్ణ భాస్కర్, బిసి జేఏసీ ఛైర్మెన్ పెరుగు వెంకటరమణ యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మ రోశయ్య , తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ నరేందర్, బిఆర్ఎస్ పార్టీ ఎస్ సి సెల్ నాయకులు నెమలి కిషోర్, ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ రమేష్ వారు ,సోమన బోయిన రమేష్, అనిల్, అజయ్, హాస్పిటల్ సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. 150 మంది పాల్గొన్ని ఉచిత ఫైబ్రోస్కాన్ బిఎండి పరీక్షలను ఉపయోగించుకున్నారు. ఉదయం10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది. ప్రజలనుండి మంచి స్పందన వచ్చింది. ఇలాంటి ఉచిత పరీక్ష శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రజలు ప్రోత్సహిస్తున్నారు.

## ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**ఖమ్మం, ఆగస్టు 7, నేటి శుభోదయ :** వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన 28 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# డా. కడవెండి వేణుగోపాల్ కు గోవా గవర్నర్ ఆహ్వానం

**ఖమ్మం, ఆగస్టు 7, నేటి శుభోదయ :** ఎకో–క్లబ్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు , ప్రముఖ పర్యావరణవేత్త డా. కడవెండి వేణుగోపాల్ కి గోవా రాష్ట్ర గౌరవ గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ని మర్యాద పూర్వకంగా కలిసేందుకు ఆహ్వానం అందింది . 2026 ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటలకు గోవాలోని లోక్ భవన్ (రాజ్ భవన్) లో గవర్నర్ తో సమావేశం కానున్నారు . ఈ సమావేశంలో డా. కడవెండి వేణుగోపాల్ దేశవ్యాప్తంగా తాను నిర్వహిస్తున్న "ప్లాస్టిక్ – రహిత భారత్ (ప్లాస్టిక్ – ఫ్రీ భారత్ )" ఉద్యమం , ఎకో–క్లబ్ ద్వారా చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు , ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు జూట్ బ్యాగుల ప్రోత్సాహం , వృక్షారోపణ కార్యక్రమాల గురించి గవర్నర్ కి వివరించనున్నారు . అలాగే వాతావరణ మార్పులు (క్లైమేట్ చేంజ్ ), పర్యావరణ పరిరక్షణ , ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ , పచ్చదన విస్తరణ , స్థిరమైన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలపై సూచనలతో కూడిన వినతిపత్రాన్ని (రిప్రెసెంటేషన్ ) గవర్నర్ కి సమర్పించనున్నారు .ఈ సమావేశం ద్వారా పర్యావరణ పరిరక్షణ అంశంపై ప్రభుత్వ స్థాయిలో మరింత చర్చ జరిగి దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ – రహిత భారత్ లక్ష్య సాధనకు ప్రోత్సాహం లభిస్తుందని డా. కడవెండి వేణుగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు



# సదాశివపేటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి, ఆగస్టు 7, నేటి శుభోదయ :** ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలన్న నూతన అధ్యక్షులు చింత గోపాల్సదాశివపేట పట్టణంలోని చేనేత సహకార సంఘ భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్, విశిష్ట అతిథులు సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పర వెంకట హరికిషన్ పాల్గొన్నారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వందేమాతరం గీతంతో వేడుకలు కొనసాగాయి.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులు చింత గోపాల్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. చేనేత రంగం అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నేతన్నలకు మిత్తిలేని ఋణాలను అందించాలన్నారు. అవసరమైన చోట్ల చేనేత కార్మికులకు శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వమే ముడి సరుకును సబ్సిడీ రూపంలో అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చివరగా చేనేత కార్మికులను చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు చింత ఆనంద్, మేనేజర్ చిల్వేరి వెంకటేశం, డైరెక్టర్లు వెంకటాపురం వెంకటేశం, గడీల ప్రభాకర్, గోనె శంకర్, మునిపల్లి రమేష్, చిలువేరి రచన, కర్నాటి రుకుంబాయి, నాలుగు కులదై వాల అధ్యక్షులు చిల్వేరి రవి, మునిపల్లి రామ క్రిష్ణ, గుజ్జరి ఆంజనేయులు, మెరుగు శంకర్ పద్మశాలి కౌన్సిలర్లు న్యాలం అర్జున్ ఫణి క్రిష్ణ, నాగుల విజయ్, బిట్ల నిఖిత ప్రేమ్, పద్మశాలి సంఘం నాయకులు రుమాండ్ల రాజు, ఎ. మనోహర్, గున్నాల సత్యం, కొంగరి ప్రభు, మురిమురి శ్రీనివాస్, సురేష్ డాక్యుమెంట్ రైటర్, అడగట్ల శంకర్, జనార్ధన్, సోమశంకర్ చేనేత కార్మికులు, కులబాంధవులు పాల్గొన్నారు.





# రఘునాధపాలెం మండలంలో మట్టి గుట్టలను పిండేస్తున్న దోపిడీ దొంగలు ఎవరు

**ఖమ్మం, ఆగస్టు 7, నేటి శుభోదయ :** వారి వెనక ఉన్నది అధికారులా(లేదా)అధికార పార్టీ నేతలా..?, నాటి ప్రభుత్వంలో మట్టి మాఫియా జరిగింది అని, పదే పదే విమర్శించారు. మరి నేడు జరుగుతున్న మట్టి మాఫియా వెనుక దాగి ఉన్న నేతలు ఎవరు..?మెడికల్ కళాశాల అంతా కూడా నాసిరకం పనులు..!మెడికల్ కళాశాలకు కేటాయించిన స్థలంలో ఉన్నటువంటి విలువైన ఖనిజనిక్షేపాలు (డోలమైట్) అమ్ముకున్నారు.నాటి ప్రభుత్వంలో మట్టి మాఫియా జరిగిందని పదేపదే తీవ్ర విమర్శలు చేసిన ప్రస్తుత మంత్రి ప్రస్తుతం ప్రజాపాలనలో జరుగుతున్నది ఏమిటి. గత రెండు సంవత్సరాలుగా రఘునాధపాలెం మండలంలో పెద్ద ఎత్తున మట్టి మాఫియా జరుగుతుంది.ఈ మట్టి మాఫియా డాన్ ను ప్రోత్సహిస్తున్నది ఎవరు. ఆ డాన్ కు అధికార పార్టీ నాయకులకు మరియు మైనింగ్ అధికారులకు ఉన్న సంబంధాన్ని వివరించాలి. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీబాబా డిమాండ్ చేశారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రఘునాథపాలెంలో జరుగుతున్న మట్టి మాఫియా పై అదేవిధంగా మెడికల్ కళాశాలలో జరుగుతున్న నాసిరకం పనులపై జిల్లా కమిటీ బృందం పర్యటించి పరిశీలించగా, మెడికల్ కళాశాల పూర్తి కావస్తూ ఉంది.ఇంకా భూమి చదును పేరుతో కోట్ల రూపాయల మట్టిని అమ్ముకుంటున్నారు.అదేవిధంగా ఇదే మెడికల్ కళాశాలలో కేటాయించిన భూమిలో విలువైన ఖనిజనిక్షేపాలు (డోలమైట్) అమ్ముకున్నారు.ఇదే విషయంపై జిల్లా మైనింగ్ అధికారులకు పదే పదే వివరించిన కూడా మాకు అధికార పార్టీ నుండి ఒత్తిళ్లు ఉన్నాయని చెప్పేసి మైనింగ్ అధికారులు తెలియజేయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో ప్రజల అవసరాల దృష్ట్యా ఒక లారీ మట్టి కేవలం 2000/– రూపాయలు ఉంటే నేటి ప్రభుత్వంలో 6000/– వేలకు చేరుకుందని, ఆయన అన్నారు. కాబట్టి పై విషయాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ప్రభుత్వంలో మట్టికి రేటు పెరిగిందా..?అధికారులకు చెల్లించే లంచంలో రేటు పెరిగిందా..?అధికార పార్టీ నాయకులకు చెల్లించే లంచం లో రేటు పెరిగిందా....?ఈ మట్టి మాఫియా పై అధికారులు స్పందించకుంటే, సామాన్య ప్రజల మద్దతు కూడగట్టుకుని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా హెచ్చరించారు.




# బోనాల వేడుకలు విద్యార్థినుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచాలి : డా. వి. స్రవంతి

**శామీర్ పేట ఆగస్టు 7, నేటి శుభోదయ :** బోనాల వంటి సంప్రదాయ పండుగలు విద్యార్థినుల్లో సంస్కృతి, ఆచార వ్యవహారాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు సమాజంతో అనుబంధాన్ని బలోపేతం చేస్తాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. వి. స్రవంతి అన్నారు. శుక్రవారం కళాశాలలో ముందస్తుగా బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బోనాలతో ఊరేగింపు నిర్వహించగా, కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా డా. వి. స్రవంతి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకలను కళాశాలల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థినులకు సంప్రదాయాల ప్రాధాన్యం తెలియజేయవచ్చని పేర్కొన్నారు. విద్యతో పాటు సంస్కృతి, విలువలను అలవర్చుకోవడం కూడా ప్రతి విద్యార్థినికి అవసరమని ఆమె సూచించారు.కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ జి. ధనవేణి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. గీత, కల్చరల్ కోఆర్డినేటర్ జి. ధనవేణి, అధ్యాపకురాలు కె. మమత, అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మా గ్రామంలో ఆగష్టు 15 నుండి మద్యం బంద్వం

## -చాయతీ పాలక వర్గం తీర్మానం



**మంథని రూరల్, ఆగష్టు -07, నేటి శుభోదయ :** రోజు రోజుకి గ్రామాలల్లో పుట్టగొడుగుల్లా... గల్లీ గల్లీకో విధి విధికో బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. దీంతో ఆయా చోట్ల మద్యం పగలు రాత్రి అని తేడా లేకుండా రాత్రింబవాళ్ళు ఏరులై పారుతుంది. ప్రతి రోజు 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో మందు బాబులు మద్యం సేవించి.. తమ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారు. మా గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధం అంటూ మంథని మండలంలో ఓ గ్రామం బెల్ట్ షాపులపై ఏక తాటిగ కఠిన నిర్ణయం తీసుకున్నారు పంచాయతీ పాలక వర్గం. మండలంలోని ఏగ్లాస్ పుర్ గ్రామంలో బెల్ట్ షాపులపై మద్యం నిషేధించారు. పంచాయతీ పాలక వర్గం బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మరాదని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్ ఏక గ్రీవ తీర్మానం చేశారు. ఈ నెల 15 నుండి నిషేధం అమలులోకి వస్తుస్తున్నట్లు పాలక వర్గం తెలిపింది. ఎవరైన మద్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. శుక్రవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు మంథని ఎక్సైజ్ ఎస్ఐ లను తీర్మాన కాఫిలను పంచాయతీ పాలక వర్గం, గ్రామ ప్రజలు అందజేశారు. మద్యం నిషేధంపై..కఠిన నిర్ణయం తీసుకున్న గ్రామ పాలక వర్గానికి స్థానిక ప్రజలతో పాటు వివిధ గ్రామాల వారు అభినందనలు తెలుపుతున్నారు. తమ గ్రామంలో కుడా మద్యపానం నిషేధం చేయాలంటూ పలువురు నుండి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

- పిఆర్ సి ని ప్రకటించి, పెండింగ్ డిఆర్ మంజూరు చేయాలి
- ఎస్జిపిఏటి నేతలు మేరి ఏసుపాదం, పరిశ పుల్లయ్య




**ఖమ్మం, ఆగష్టు -07, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) రాష్ట్ర కార్యదర్శి వి మేరి ఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పిఆర్సి, పెండింగ్ డిఆర్, ఉద్యోగవిరమణ బకాయిలు చెల్లింపు, హెల్త్ కార్డులు సత్వరం అందజేసి, నగదు రహిత వైద్యం అందించాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు తో పాటు పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేటు ఏర్పాటు చేయాలని తాము కోరుతున్నామని మేరి ఏసుపాదం, పరిశ పుల్లయ్య తెలిపారు.హైదరాబాద్ ఇందిరాపార్కులో పెన్షనర్ల సమస్యలతో పాటు పిఆర్సి, డిఏ, నగదు రహిత వైద్యం కోసం పెన్షనర్ల జేఏసి పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు వేలాది మంది ధర్నా చేసారని, ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎస్జిపిఏటి నాయకులు కోరారు.పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారానికై ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నారని, పెన్షనర్లు ఉద్యమాలు ఉదృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని ఎస్జిపిఏటి నాయకులు కోరారు.శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన పెన్షనర్ల మహాధర్నాలో ఖమ్మం జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారని నాయకులు తెలిపారు.హైదరాబాద్ లో జరిగిన పెన్షనర్ల మహాధర్నాకు ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్న పెన్షనర్లకు ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి వి. మేరి ఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నాయకత్వంవహించారు ధర్నా లో ఎస్జిపిఏటి నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, భాస్కరాచారి,కన్నెకంటి కృష్ణ మూర్తి,ఊడుగు వెంకటేశ్వర్లు, బెల్లం రాధాకృష్ణ మూర్తి,మధుకరరెడ్డి, ఊడుగుసుధాకర్, యండిహుస్సేన్, ప్రసాదరావు, మనోహరరాజు, నాగిరెడ్డి, వీరభద్రరావు, కమల, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

**ముత్తారం, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** ముత్తారం మండలం కేషనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు,డీసీఎం వాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేశనపల్లి గ్రామ పరిధిలో రోడ్డుపై డీసీఎం వాహనాన్ని నిర్లక్ష్యంగా,అజాగ్రత్తగా నిలిపివేయడం వల్ల ప్రమాదం జరిగిందని,ఈ ప్రమాదంలో గోదావరిఖనికి చెందిన జాడి రాజేందర్ అనే వ్యక్తి ఆ డీసీఎం వాహనాన్ని ఢీకొని కిందపడగా,తలకు తీవ్ర గాయాల య్యాయ ని, త ల కు బలమైన గాయం కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.ఈ ఘటనపై ముత్తారం ఎస్సై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కార్యకర్తలను నాయకులుగా చేసేందుకు పుట్టిన పార్టీ జనసేన పార్టీ

- 8వ తేదీన జనసేన పార్టీ రెండు జిల్లాల సన్నాహక సమావేశం
- జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు




**నిజామాబాద్, ఆగష్టు 07, నేటి శుభోదయ :**
జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులుగా చేసేందుకే పుట్టిన పార్టీ అని వెల్లడించారు.జనసేన పార్టీ నిజామాబాద్,జహీరాబాద్ జిల్లాల సన్నహాకా సమావేశం ఈనెల 8వ తేదీ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుగుణ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రానున్న రోజులలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రంలో గాని,రాష్ట్రంలో గాని కీలకంగా మారబోతున్నారన్నారు.8 వ తేదీన నిర్వహించబోయే సన్నాహక సమావేశానికి రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ విచ్చేస్తున్నారని కార్యకర్తలు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర అబ్జర్వర్ శర్మ,మీడియా ఇన్చార్జ్ దుంపటి శ్రీనివాస్,జిల్లా నాయకుడు గుండా సంతోష్,కోరుట్ల నాయకులు అజయ్,ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు రమేష్ బాసవేణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలతో గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలి
### - సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారినా నూతన పెన్షన్ విధానాన్ని ( CPS విధానమును) వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని TSCPSEU ( తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యములో 33 జిల్లాల గుండా జరుగుతున్న జన జాగరణ యాత్ర మన సంగారెడ్డి జిల్లా లో జూలై 20 నాడు జహీరాబాద్ లో ప్రవేశిస్తుంది ఇట్టి యాత్రలో భాగముగా జూలై 20 నాడు సాయంత్రం 6:00 గంటలకు జహీరాబాద్, రాత్రి 8:00 గంటలకు సదాశివపేట లో అలాగే జూలై 21 నాడు ఉదయం 9:00 గంటలకు సంగారెడ్డి లో యాత్ర కొనసాగుతుంది ఇట్టి యాత్ర లో జిల్లాలోని అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలని TSCPSEU రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ గారు తెలిపారు

## సామాజిక న్యాయం కోసం చలో జలవిహార్

- ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు



**ఏన్కూరు,ఆగస్ట్ 7, నేటి శుభోదయ :**
సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భుక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ నాయక్ పిలుపు మేరకు, ఆగస్టు 13న హైదరాబాద్లోని జలవిహార్లో నిర్వహించే "చలో జలవిహార్" రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహారావు ఏన్కూర్ మండల కేంద్రంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భుక్యా నరసింహారావు మాట్లాడుతూ ...."ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలయ్యేలా చూడటం మన ప్రాథమిక హక్కు. యూనివర్సిటీల విస్తరణ వల్ల బహుజన విద్యార్థుల విద్యా అవకాశాలకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఖమ్మం జిల్లా విద్యార్థులు, యువత ఆగస్టు 13న జలవిహార్కు భారీగా తరలివచ్చి మన ఐక్యతను చాటాలి కోరారు. విద్య అందరి హక్కు – రిజర్వేషన్ మా హక్కు, సాధించేదే మా లక్ష్యం. అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ భుక్యా వినోద్ కుమార్ రాథోడ్, కో–కన్వీనర్ ఇస్లావత్ చందు నాయక్, జిల్లా కన్వీనర్ బానోత్ రమేష్, ఏన్కూర్ మండల అధ్యక్షులు బోడ ప్రవీణ్ నాయక్, కొణిజర్ల మండల అధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జైల్ భరో ను జయప్రదం చేయండి
### -సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

**ఖమ్మం,ఆగస్టు 7, నేటి శుభోదయ :**
మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఈనెల 10న జరిగే జైల్భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐక్య రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. అఖిలపక్ష రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ ఇప్పటికే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ –రంగాన్ని మరింత సంక్షోభం దిశగా నడిపేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రిక పోరాట –నేపథ్యంలో ఉపసంహరించుకున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించిన దొడ్డిదారిన వాటి అమలుకు పూనుకుంటుందని నేతలు ఆరోపించారు. సాగు చట్టాలను ఉపసంహరించుకోవడంతో పాటు మోడీ, ట్రంప్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని –తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ పేదలు ఆధారపడిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబిజి రాం జీ పథకాన్ని అమలులోకి తీసుకువచ్చిందని దీని ద్వారా క్రమేపి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. కార్పొరేట్ కనుసన్నల్లో పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం వారికి అనుగుణంగా పని గంటల పెంపు క్రమంలో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ను




అమల్లోకి తీసుకు వచ్చిందన్నారు. వీటిని రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా దేశ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. మొత్తంగా మోడీ విధానాలను నిరసిస్తూ జరిగే ఈ జైల్భరో కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ, ప్రజా సంఘాల పక్షాన కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, కాంగ్రెస్ పక్షాన తుమ్మల యుగంధర్, యరగర్ల హన్మంతరావు, నరాల నరేష్, ఖాదర్బాబా, సిపిఎం ప్రజా సంఘాల పక్షాన పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీను, వై. విక్రం, బిఆర్ఎస్ నాయకులు ఎండివై పాషా, మాస్ లైన్ ప్రజా సంఘాల నాయకులు –రామయ్య, బందెల వెంకయ్య, ఇమ్మడి హన్మంతరావు, న్యూడెమోక్రసీ పక్షాన ప్రకాష్, ఐ. వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలే గుణపాఠం చెప్పడం ఖాయం : భాగం హేమంతరావు

- ధరల పెరుగుదల, నిరుద్యోగంపై కేంద్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- నేలకొండపల్లిలో కొనసాగిన ప్రజా చైతన్య యాత్ర




**ఖమ్మం, ఆగస్టు 7, నేటి శుభోదయ :**
ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, లేకుంటే ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో ప్రారంభమైన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర భైరవునిపల్లి, అజేయ తండా మీదుగా మండల కేంద్రానికి చేరుకుని ముఠాపురం వద్ద ముగిసింది. యాత్రకు గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు విశేషంగా హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపించారు.యాత్ర సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలిసి ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలపై వారి సమస్యలను సీపీఐ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవడంతో పాటు ధరల నియంత్రణ, ఉద్యోగాల కల్పన, రైతు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రబాబు, సిద్దినేని కర్ణకుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు, బాగం నరసింహారావు,నేలకొండపల్లి మండల మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శులు బాలిన కృష్ణంరాజు, చిర్ర ప్రసాద్, కాశబోయిన అయోధ్య,రావెళ్ళ కృష్ణ, తేజావత్ రూప్లా ఏఐవైఎఫ్ నాయకులు ఆలేటి ఉమామహేష్, పెద్దపాక నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలతో గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలి
### - సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య

- బోడంపహాడ్ గ్రామంలో వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

**షాబాద్ ఆగస్ట్ 7, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బోడంపహాడ్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి పండుగను పురస్కరించుకుని బోడంపహాడ్ గ్రామం పచ్చని తోరణాలు విద్యుత్ కాంతులతో శోభాయమానంగా మారిందిగ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుంచే గ్రామ మహిళలు యువతులు సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి భక్తిశ్రద్ధలతో తయారు చేసిన బోనాలను తలపై ఎత్తుకుని మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య మాట్లాడుతూ.. అమ్మవారి దివ్యమైన దీవెనలతో బోడంపహాడ్ గ్రామం గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు గ్రామ దేవత పోచమ్మ తల్లి కరుణాకటాక్షాల వల్ల సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు చంద్రకళ , కారు సువర్ణ , రాఘువేందర్ , కారు లావణ్య, శ్రీనివాస్ , కృష్ణవేణి , ఆనంద్ , మాజీ సర్పంచులు,మాజీ





ఎంపీటీసీ,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15న కొత్త పెన్షన్ విధానాన్ని ప్రారంభిస్తున్నది



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 07, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్ మాట్లాడుతురాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటు వంటి ఆగష్టు 15న నాడు కొత్త పెన్షన్ విధానాన్ని ప్రారంభిస్తు న్నది. దీని కోసం దర్పల్లి గ్రామములోని అర్హులైనవారు ప్రభుత్వం 7 రకాల పెన్షన్ విధానాన్ని ఇవ్వడానికి సిద్ధపడుతు న్నది.అందులో నుంచి మొదటిది:వితంతు పెన్షన్ఒంటరి మహిళ పెన్షన్వికలాంగుల పెన్షన్గీత కార్మికుల పేన్షన్చేనేత కార్మికుల పేన్షన్బోధకాల పెన్షన్డయాలసిస్ పెన్షన్ఈ 7 రకాల పెన్షన్లు మాత్రమే ఆగష్టు 15 నాడు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధమైంది. దీనికి అర్హులైన వారు దర్పల్లి గ్రామ పంచాయతీలో వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా ప్రతి ఒక్క దర్పల్లి ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.దీని కోసం వారు చేయవలసిన పని:మొదటగా గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు)వయస్సు ప్రూఫ్ కోసం ఓటర్ ఐడీ కార్డుబ్యాంక్ ఖాతా ఒక ఫోటోఇన్కమ్ సర్టిఫికేట్ఈ 5 రకాల జిరాక్స్ లు తీసుకొని గ్రామ పంచాయతీలో వచ్చి అప్లై చేసుకోవాల్సిందిగా ప్రతి దర్పల్లిలో ఉన్న అర్హులైన వారిని దర్పల్లి గ్రామ పంచాయతీ తరపున కోరడం జరుగుతుంది.ఎవరైనా సరే గ్రామ పంచాయ తీలోనే వచ్చి నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ఎవరి మాటలు నమ్మి ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దు. 'మేము చెయిస్తాం, మాకు ఇవ్వండి' అనే ఎవరి మాటలు నమ్మవద్దు. దర్పల్లి గ్రామ పంచాయతీ నుంచే అన్నీ ఎంపిడిఓ ఆఫీస్ కు పంపడం జరుగుతుంది గనుక దర్పల్లి గ్రామ పంచాయతీలోనే అందరూ అప్లై చేసుకోవాలి. మీసేవ ద్వారా కూడా అప్లై లేదు. గ్రామ పంచాయతీ నుంచే ఎంపిడిఓ ఆఫీస్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుంది గనుక అందరూ ఈ విషయాన్ని గమనించి గ్రామ పంచాయతీకి వచ్చి అప్లై చేసుకోవాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరుగుతుంది."అని తెలిపారు

## చైతన్యపురి కాలనీలో మురికి నీటి నిల్వ సమస్యకు పరిష్కారం

- మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



**మంథని, ఆగస్టు -07, నేటి శుభోదయ :** మంథని మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ చైతన్యపురి కాలనీలో గత కొన్ని సంవత్సరా లుగా మురికి నీరు నిల్వ ఉండడంతో అనేక రకాల దోమలు ఏర్పడి విష జ్వరాలు వస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ పొద్దాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య దృష్టికి తీసుకువచ్చారు. చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్ సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను ప్రత్యక్షంగా పరి శీలించారు. అనంతరం జేసీబీల సహాయంతో కుంటలో నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించే పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేశారు. ప్రజల సమస్యపై స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిన ప్రజాప్రతినిధులు, అధికా రులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారుల సమన్వయంతో మండలాభివృద్ధిని వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఎంపీడీవో శ్రీజ రెడ్డి





**మంథని, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** మంథని మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా అన్ని శాఖలు పరస్పర సమ న్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికా రులను ఆదేశించారు. శుక్రవారం మంథని ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వ్యవసాయం, వైద్యం, విద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, నీటిపారుదల, ఆర్ అండ్ బీ తదితర శాఖల అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వీబీజీ–రామ్జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమం, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర సహజ వనరుల అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసు కోవాలని సూచించారు.వ్యవసాయ రంగంలో ఆయిల్పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించాలని తెలిపారు. యూరియా పంపిణీ పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించ డంతో పాటు సేంద్రియ సాగు విధానాలపై రైతులను మరింతగా ప్రోత్సహించాలని సూచించారు.★మిషన్ భగీరథ★ పరిధిలో నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి, శాశ్వత పరిష్కారాల కోసం సమగ్ర ప్రతిపాద నలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా ఎక్కడా నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించా లని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించా లని, ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారికి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.★విద్యుత్ శాఖ★ అధికా రులు గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు తగ్గించేలా నిర్వహణ పనులు చేపట్టాలని, దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లను ఆలస్యం చేయకుండా మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు.సమావేశంలో ప్రజాప్రతిని ధులు ప్రస్తావించిన సమస్యలను శాఖల అధికారులు కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పరి శీలించి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు తరచూ పర్యటించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత విశ్వాసం కల్పించవచ్చని ఆయన అన్నారు.ఈ సమా వేశంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ ఈ ఈ గ్రిడ్, ఏ ఎం సీ చైర్మన్ – కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జి – కొత్త శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సలహా మండలి సభ్యుడు – శశిభూషణ్ కాచే, ఆర్టీఏ సభ్యుడు – మంథని సురేష్ , ఎంపీడీవో శ్రీజ రెడ్డి, తహసీల్దార్ ఆరిఫుద్దీన్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెప్పర్ స్ప్రేతో మహిళపై దాడి చేసి బంగారు పుస్తెల తాడు అపహరణ

**-24 గంటల్లో కేసు ఛేదించిన సదాశివపేట పోలీసులు**









**సంగారెడ్డి ,ఆగస్టు 7, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామ శివారులో మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి మూడు తులాల బంగారు పుస్తెల తాడును దోచుకున్న కేసును సదాశివపేట పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో భార్యాభర్తలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి బంగారు పుస్తెల తాడుతో పాటు పెప్పర్ స్ప్రేను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5న సదాశివపేట పట్టణంలోని చాకలి కేరీలో ఉన్న కట్టుదుకాణం వద్ద మల్లమ్మతో పరిచయం పెంచుకున్న నిందితులు, మార్కెట్ నుంచి ఇంటి వద్ద దింపుతామని నమ్మించి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు. అనంతరం వెల్టూరు గ్రామ శివారుకు చేరుకున్న తర్వాత మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి దాడి చేసి, ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించి పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సదాశివపేట పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాలు మరియు సమాచారంతో 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదు పులోకి తీసుకున్నారు.మునిపల్లి మండలం గోపాలరం గ్రామానికి చెందిన కొత్తగోళ్ల బాబు మరియు అతని భార్య కవిత ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి అపహరించిన బంగారు పుస్తెల తాడుతో పాటు పెప్పర్ స్ప్రేను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు.

## సదాశివపేటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి ,ఆగస్టు 7, నేటి శుభోదయ :** ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలన్న నూతన అధ్యక్షులు చింత గోపాల్సదాశివపేట పట్టణంలోని చేనేత సహకార సంఘ భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్, విశిష్ట అతిథులు సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పుర వెంకట హరికిషన్ పాల్గొన్నారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వందేమాతరం గీతంతో వేడుకలు కొనసాగాయి.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులు చింత గోపాల్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. చేనేత రంగం అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నేతన్నలకు మిత్తిలేని ఋణాలను అందించాలన్నారు. అవసరమైన చోట్ల చేనేత కార్మికులకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వమే ముడి సరుకును సబ్సిడీ రూపంలో అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ప్రభుత్వమే జీవిత భీమా సౌకర్యం కల్పించా లన్నారు. చివరగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా గోపాల్ నేతకార్మికులను చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానిం చారు.కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు చింత ఆనంద్, మేనేజర్ చిల్వేరి వెంకటేశం, డైరెక్టర్లు వెంకటా పురం వెంకటేశం, గడీల ప్రభాకర్, గోనె శంకర్, మునిపల్లి రమేష్, చిలువేరి రచన, కర్నాటి రుకుంబాయి, నాలుగు కులదై వాల అధ్యక్షులు చిల్వేరి రవి, మునిపల్లి రామ క్రిష్ణ, గుజ్జరి ఆంజనేయులు, మెరుగు శంకర్ పద్మశాలి కౌన్సిలర్లు న్యాలం అర్జున్ ఫణి క్రిష్ణ, నాగుల విజయ్, బిట్ల నిఖిత ప్రేమ్, పద్మశాలి సంఘం నాయకులు రుమాండ్ల రాజు, ఎ. మనోహర్, గున్నాల సత్యం, కొంగరి ప్రభు, మురిమురి శ్రీనివాస్, సురేష్ డాక్యుమెంట్ రైటర్, అడ్డగట్ల శంకర్, జనార్ధన్, సోమశంకర్, బిజ్జ రాజు, చేనేత కార్మికులు, కులబాంధవులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌తో వెలుగులోకి వెలుతురు భద్రమ్మ భూవివాదం

- పొంగులేటి ప్రజాదర్బార్‌లో ఫిర్యాదుతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం
- 309, 310 సర్వే నంబర్లలో క్షేత్రస్థాయి పరిశీలన





**ఖమ్మం, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో అందిన ఫిర్యాదుతో వెలుతురు భద్రమ్మ భూవివాదం మరోసారి తెరపైకి వచ్చింది. మే 5న మంగళగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గోళ్లపాడు గ్రామానికి చెందిన వెలుతురు భద్రమ్మ తన భూమికి సంబంధించిన పత్రాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదులోని అంశాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి విచారణకు శ్రీకారం చుట్టారు. పొంగులేటి ఆదేశాలతో తహసీల్దార్ విజయేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ సర్వేయర్ వినోద్‌కుమార్ శుక్రవారం గోళ్లపాడు గ్రామంలోని 309, 310 సర్వే నంబర్ల వద్దకు వెళ్లి భూమిని పరిశీలించారు. రికార్డుల్లోని వివరాలు, భూమి సరిహద్దులు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిశీలించినట్లు సమాచారం.--- పాత పత్రాల పరిశీలనక్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా వెలుతురు భద్రమ్మ వద్ద ఉన్న వారసత్వ పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూ హక్కులకు సంబంధించిన ఇతర డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. అలాగే లంజపల్లి కోటయ్య కుటుంబానికి సంబంధించిన వారసత్వ పూర్తిగా తెలుసుకొని. 1965లో జరిగిన భూ కొనుగోలుకు సంబంధించిన పత్రాలు, భద్రమ్మ భర్త చిన్న వెంకయ్య కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన ఆధారాలను కూడా పరిశీలించినట్లు సమాచారం.సర్వే సమయంలో లంజపల్లి కుటుంబానికి చెందిన పలువురు అక్కడికి హాజరై తమ వద్ద ఉన్న పత్రాలు, వివరాలను అధికారులకు అందించినట్లు తెలిసింది.--- లంజపల్లి వారి కుటుంబ సభ్యుల నుంచి వివరాల సేకరణ భూవివాదానికి సంబంధం ఉన్న కుటుంబ సభ్యులు, పెద్దలను అధికారులు పిలిపించి వారి వద్ద ఉన్న పాత పత్రాలు, భూమి హక్కులకు సంబంధించిన ఆధారాలను పరిశీలించినట్లు సమాచారం. దీంతో ఇంతకాలంగా కుటుంబాల మధ్య కొనసాగుతున్న భూవివాదంపై రెవెన్యూ అధికారులు నేరుగా క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది.గతంలో ప్రజాదర్బార్‌లో వెలుతురు భద్రమ్మ చేసిన ఫిర్యాదుతో పాటు, అనంతరం సోషల్ మీడియాలో వెలువడిన వీడియోలు, అందులో వ్యక్తమైన ఆరోపణలపైనా అధికారులు వాస్తవ పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.--- చిన్న వెంకయ్య భార్య భద్రమ్మ వారసత్వ హక్కులపై చర్చ చిన్న వెంకయ్యకు సంబంధించిన భూమి విషయంలో భార్యగా భద్రమ్మకు ఉన్న హక్కులు, వారసత్వ పరిస్థితులు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కుమారుడు వెలుతురు గురవయ్య ద్వారా భూమి విక్రయమై ఉంటే, ఆ లావాదేవీలో భద్రమ్మకు ఉన్న హక్కులు ఏమిటన్నది కూడా పరిశీలించాల్సిన అంశంగా మారింది. అయితే గురవయ్య తన సతీమణి కమలమ్మ కూడా బ్రతికే ఉంది కదా ఈ అంశాలపై తుది నిర్ణయం కేవలం కుటుంబ సంబంధాల ఆధారంగా కాకుండా భూమి స్వభావం, పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు, వారసత్వ ఆధారాలు, అప్పటి చట్టపరమైన నిబంధనలను పరిశీలించిన అనంతరమే తేలాల్సి ఉంది.--- అసలు భూమి ఎక్కడుంది? వివాదంలో ప్రధానంగా అసలు భూమి క్షేత్రస్థాయిలో ఉందా? రికార్డుల్లో నమోదైన విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న భూమి విస్తీర్ణం సరిపోతున్నాయా? భద్రమ్మ వద్ద ఉన్న పత్రాలకు అనుగుణంగా భూమి సరిహద్దులు పూర్తిగా సరిపోయాయి అనే అంశాలు కీలకంగా మారాయి. అలాగే ఎస్సీ వర్గానికి చెందిన భూముల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన ఆరోపణలు, భూమిని పలువురికి ఎస్సీ కులానికి చెందిన ఆమె కాకుండానే ముందు చూపుతో పంచినట్లు చూపించారనే ఆరోపణలు తదితర అంశాలు కూడా వివాదంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అయితే వీటిలో వాస్తవాలు ఏమిటన్నది అధికారిక రికార్డులు, రెవెన్యూ విచారణ, సర్వే నివేదిక ఆధారంగానే తేలాల్సి ఉంది.--- చిన్న వెంకయ్య నుంచి భూమి ఎవరి చేతుల్లోకి? భూవివాదంలో మరో కీలక అంశం చిన్న వెంకయ్య కొనుగోలు చేసిన భూమి అనంతరం ఎవరెవరి పేర్లకు మారిందన్నదే. చిన్న వెంకయ్య నుంచి తదుపరి ఎవరి పేరున రిజిస్ట్రేషన్ జరిగింది? ఆ తర్వాత ఎవరికి విక్రయించారు? ప్రస్తుతం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డుల్లో భూమి ఎవరి పేరున ఉంది? అనే వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే భూమి కొనుగోలు నుంచి ప్రస్తుత హక్కుదారు వరకు జరిగిన లావాదేవీల క్రమంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.--- సర్వే నివేదికపై ఆసక్తి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భద్రమ్మ సమర్పించిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు స్పందించి 309, 310 సర్వే నంబర్లలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సర్వే అనంతరం అధికారులు సమర్పించే నివేదికపై ఆసక్తి నెలకొంది. భూమి హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణం, రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, వారసత్వ ఆధారాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై నివేదికలో ఏం తేలుతుందన్నది ఉత్కంఠగా మారింది. సమగ్ర విచారణ, రికార్డుల పరిశీలన, సర్వే నివేదిక అనంతరమే భూవివాదంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

- చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..: ఎమ్మెల్సీ సారయ్య కలెక్టర్ సత్య శారద,



**వరంగల్, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** చేనేత వృత్తి మన భారతీయ సంస్కృతికి, విశిష్ట సాంప్రదాయానికి ప్రతీక అని, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలో గల పద్మశాలి ఫంక్షన్ నందు నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం జెండా ఊపి చేనేత కార్మికుల ర్యాలీని ప్రారంభించారు.ఈ నేపథ్యంలో చేనేత కార్మికులకు చెక్కులు పంపిణీ, ఎమ్మెల్సీ సారయ్య,కలెక్టర్ శారద చేతుల మీదుగా సీనియర్ చేనేత కార్మికులను జ్ఞాపికలతో అందించి దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేతన్న చేనేత వస్త్రం కాదని ఒక జీవితమని చేనేత వృత్తిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని ఎమ్మెల్సీ కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి శ్రీకాంత్ రెడ్డి,డిఓ సుధీర్, తాజా మాజీ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు,పలు చేనేత సంఘ అధ్యక్షులు ఎలగం చిన భద్రయ్య, మాచ బత్తుల కుమారస్వామి, ఆకునూరు జయరాములు, పంతగాని శ్రీనివాస్ ఎస్ వి రామ నరసయ్య, ఇతర చేనేత సంఘాల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అంటే ఇలా ఉండాలి అంటున్న ఐలాపూర్ గ్రామస్తులు




**నిజామాబాద్ , ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** గ్రామ సర్పంచ్ అంటే గ్రామానికి పెద్దనే కాదు గ్రామంలోని ప్రజలకు మంచే చేసే వాడు.వారి ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించే వాడు.అలాంటి కోవకు చెందిన వాడు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ.గ్రామంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన తను ఉన్నానంటూ వారి సమస్యలు పరిస్కరిస్తున్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఐలాపూర్ గ్రామంలోని ప్రధాన రోడ్లు అన్ని మట్టి,బురదతో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వారి ఇబ్బందులను చూసిన గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ ట్రాక్టర్ తో రోడ్డు పై పేరుకుపోయిన మట్టి,బురదను తీయించారు.ఐతే సర్పంచ్ లక్ష్మీ నారాయణ చేపడుతున్న గ్రామ అబివృద్ధి పనులను చూసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సర్పంచ్ అంటే మా సర్పంచ్ లక్ష్మీ నారాయణ లా ఉండాలని గ్రామ ప్రజలు అంటున్నారు.

# వ్యసనాల నుండి వ్యాపకాల వైపు

- ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ : డా. ఎవి గిరిసింహారావు





**ఖమ్మం, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** ప్రజారవాణా సంస్థలో డ్రైవర్ పాత్ర బాధ్యతాయుతమైనదని. మరింత అ ప్రమ త్తంగా ఉ ండాల ని సూచించారు.కొత్తబస్టాండ్ లోని స మావేశ మ ందిర ంలో జరిగిన ఏడు డిపోలనుండి వచ్చిన 50 మందికి పైగా డ్రైవర్స్ శిక్షణా కార్యక్రమం లో "వ్యసనాల నుండి వ్యాపకాల వైపు.."అనే అంశంపై పొగాకు, మద్యపానం వల్ల జరిగే చెడు ఫలితాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు-ఆర్ ఎమ్ సరిరామ్ ప్రారంభించి స్వాగతోపన్యాసం చేసిన ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ఆర్ ఎమ్ మల్లయ్య నిర్వహించారు-

# నాగసాయి బృందానికి తృతీయ బహుమతి

- ఉభయ తెలుగు రాష్ట్రాల భజన పోటీల్లో ప్రతిభ



**ఖమ్మం, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రకాష్ నగర్ లోని పోతురాజు దేవాలయం పక్కన స ర్వేనెంబ ర్ 1 2 4 / 1 a 124/25a భూమి యజమాని అయినటువంటి షరీఫ్ పోతురాజు దేవాలయ పక్కన మజీద్ నిర్మించడానికి పూనుకున్నాడు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆ కాలనీ వాసి.నర్రగిరి అన్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక జిహెచ్ఎంసి అధికారులను కలిసి ఈ యొక్క మసీదు పోతురాజు దేవాలయాలు ఒక దగ్గర అవుతాయని వీటి వలన భవిష్యత్తులో హిందూ ముస్లిం గొడవలు ప్రారంభమై మత కలహాలకు దారితీస్తాయని ఒక మత మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న ఈ నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని నర్రగిరి డిమాండ్ చేశారు.జోనల్ కమిషన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.నిర్మాణ పనులను తక్షణమే ఆఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.బలవంతంగా నిర్మాణం చేస్తే పై అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చి ఆ తదుపరి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ప్రభుత్వం అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని అట్టి నిర్మాణ పనులు ఆపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నర్ర యాదగిరి,నర్ర శ్రీను,నర్ర రామారావు,మొక్కల విజయ్ కుమార్,మొక్కల శేఖర్,మక్కల ప్రేమ్,మక్కల నరేష్,మొక్కల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేత

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ...



**నిజామాబాద్ , ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** నగరంలోని పలు రోడ్లు,వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి శుక్రవారం కేంద్ర రోడ్డు మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ప్రతిపాదనలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నగరంలోని దేవీ రోడ్డు,రైల్వే స్టేషన్,నాందేవ్ వాడ అదనపు వంతెన (ఆర్వోబీ) మంజూరుచేయాలని కోరడం జరిగిందన్నారు.అలాగే సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద ఆర్ యూబీ ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు.ఇందుకోసం రెండింటికి రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు.అలాగే నిజామాబాదులోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ.30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగిందన్నారు.వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్,డిచ్పల్లి,ఇందల్వాయి,భీమ్గల్ మీదుగా కమ్మర్పల్లి వరకు నగరాన్ని కలుపుతూ 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను కూడా అందజేశామన్నారు.మరొక రోడ్డు నగరంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం,దుబ్బ మీదుగా కాలూర్ రోడ్డును పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు.ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి అభయ్ పాటిల్,ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో పనిచేయాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్‌నగర్ మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పనులపై సమీక్ష



**షాద్నగర్ , ఆగస్టు 07, నేటి శుభోదయ :** తెషాద్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తమ తమ వార్డుల అభివృద్ధి అవసరాలు, ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటిపై చర్చించి అవసరమైన తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర జెంట్ డైరెక్టర్

- గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పనిసరిగా హెచ్‌ఐవీ పరీక్షలు చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర హెచ్‌ఐవీ, ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి
- షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌ఐవీ సేవలపై రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ



**షాద్నగర్ ,ఆగస్టు 7, నేటి శుభోదయ :**
తెలంగాణ రాష్ట్ర హెచ్‌ఐవీ/ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ ను పరిశీలించి, హెచ్‌ఐవీ పరీక్షల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పనిసరిగా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించాలని, పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. హెచ్‌ఐవీ సోకిన గర్భిణులకు సకాలంలో చికిత్స అందిస్తే తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షల విధానాన్ని పరిశీలించిన ఆమె, ల్యాబ్ టెక్నీషియన్లతో మాట్లాడి పరీక్షల నిర్వహణ, నివేదికల జారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్ నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, నెలవారీ కన్సాలిడేషన్ నివేదికలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.హెచ్‌ఐవీ పాజిటివ్ వ్యక్తులతో మాట్లాడిన డాక్టర్ జయలక్ష్మి , వారికి ప్రతి నెలా యాంటీ రెట్రో వైరల్ మందులు నిరంతరంగా అందేలా చూడాలని సూచించారు. అన్ని రికార్డులను ఆఫ్‌లైన్‌తో పాటు హెచ్‌ఐఎంఎస్ పోర్టల్‌లో కూడా సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి హెచ్‌ఐవీ పరీక్షలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి , హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెచ్‌ఐవీ ప్రోగ్రామ్ మేనేజర్ నరేందర్, సూపర్‌వైజర్ రమేష్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## నియంతల రాజ్యంలో నిజానికి చోటెక్కడ ?

- పెన్ను పెట్టాలంటే పన్ను కట్టాల్సిందేనా?
- పెన్ను పెట్టాలంటే పన్ను కట్టాల్సిందేనా?
- వార్త రాస్తే పొగడ్తలు, వాత రాస్తే తెగడ్తలా
- ప్రశ్నించటమే బెదిరించడమా?
- "తప్పుని తప్పు"అంటే తప్పుడు మాటలా?
- చట్టమ్ ఎవరికి చుట్టం

**ఖమ్మం, ఆగస్టు-07 , నేటి శుభోదయ :**
పెన్ను పెట్టాలంటే పన్ను కట్టాల్సిన రోజులివి.పెన్ను పెడితే కన్ను కుట్టే సమజమిది.వార్త రాస్తే పొగడ్తలు..వాత రాస్తే తెగడ్తలు. ప్రజస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభువులే గ్రౌండ్ స్థాయిలో నిజాలను తెలుసుకోకుండా తమ నాయకులు చెప్పింది వేదం అంటూ అక్కడక్కడా సామాన్యులపై ఉక్కు పాదం మోపడం,ఉన్నత విద్య నేర్పించి భావి భారత పౌరులను తయారుచేసి నవ సమాజాన్ని నిర్మించాల్సిన గురువులే అక్కడక్కడ అవినీతి,అక్రమాలకు పాల్పడటం,సామాన్యులు చట్టాలపై నమ్మకాలను కోల్పోవడమే కాకుండా భయపడకపోవడం, చట్టాన్ని అమలు చేయాల్సిన కొంతమంది అధికారులే లొసుగులను ఆసరా చేసుకొని ఆర్థిక బంధాలను ఏర్పరచుకొని నిందితులకు చుట్టంగా మార్చడం చూస్తుంటే ఎక్కడికి వెళుతుంది దేశం ఏమైపోతుంది అనే పాత సినిమాల్లోని పాట గుర్తు చేసుకోక తప్పదు.అవును గత కొద్ది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం లో అక్షరాలా అదే జరిగింది.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధిగా జర్నలిస్టులు కొంతమంది ప్రభుత్వ పెద్దలు గాని,కొంతమంది ఉద్యోగస్తులుగాని చేసే తప్పును ధైర్యంగా పెన్ను పెట్టి సమాజం ముందు ఉంచాలి అంటే గతంలో ఆనంచిన్ని అరెస్ట్ ఘటన,జర్నలిస్టులకు ఓ హెచ్చరికగా మారింది.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకులకు మాత్రమే హక్కులా?ప్రశ్నించే గొంతుక పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ...ఇదే ప్రజా పాలన అంటూ పాలాభిషేకాలు చేస్తున్న తీరును చూస్తే హాస్యాస్పదంగా ఉంది.సమాజంలో రాజకీయ నాయకులు బహిరంగంగా ఏమైనా మాట్లాడొచ్చు,ఆరోపణలు చేసుకోవచ్చు.ఉద్యోగస్తులు ఎటువంటి అవినీతి, అక్రమాలకైనా పాల్పడవచ్చు.కానీ ఇదే విషయాన్ని రాష్ట్రంలో ఒక సామాన్యుడు గానీ ఫోర్త్ ఎస్టేట్ అని చెప్పుకొనే జర్నలిస్టులు కానీ తమ దగ్గరున్న ఆధారాలతో కొంతమంది నాయకుల,ఉద్యోగస్తుల అక్రమాలను బయట పెడితే మాత్రం చేయకూడని ఘోరమైన నేరం ఏదో చేసినట్లు భావించి,మా పార్టీ వాళ్లని,మా యూనియన్ వాళ్ళని వేలెత్తి చూపిస్తావా అంటూ తప్పుడు మాటలు మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయిస్తామంటూ ప్రశ్నించే జర్నలిస్టుల జీవితాలతో ఆడుకుంటున్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో నీతి నిజాయితీలకు కట్టుబడిన జర్నలిజం చేయటమంటే కత్తి మీద సాములా తయారైన పరిస్థితి నెలకొందని సీనియర్ జర్నలిస్టులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో పని చేపిస్తే తప్పు కాదు అది ఫోటో ప్రచురించి వార్త రాస్తే మాత్రం తప్పు,అనుమతి లేకుండా చెట్టును తీసేస్తే తప్పుకాదు అదేమిటి అని ప్రశ్నిస్తే మాత్రం తప్పు,కమిటీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ సొమ్మును సైతం సొంత సొమ్ములా ఇష్టానుసారంగా ఖర్చు చేస్తే తప్పు కాదు,లెక్కలు చూపించండి అని ఆర్.టి.ఐ. ద్వారా ప్రశ్నిస్తే తప్పు. ఇంటిదగ్గర వేయించుకునే పేపర్ కి ప్రభుత్వ లెక్కల్లో రాస్తే తప్పుకాదు,అది ఎక్కడ చట్టం అంటే మాత్రం తప్పు. ఇందులో మహిళా ఉద్యోగస్తులను ప్రశ్నించడం అంటే వారు చెప్పే కొత్త అర్థం బెదిరించడం.ఇలా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిబంధనలన్నీ సామాన్యులకి,జర్నలిస్టులకే గానీ రాజకీయ నాయకులకు, ఉద్యోగస్థులకు మాత్రం వర్తించవు అనే రీతిలో కొంతమంది నాయకులను,అధికారులను తీరునుబట్టి అర్థం అవుతుందని విశ్లేషకులు, మేధావులు భావిస్తున్నారు.

## సర్పంచ్ అంటే ఇలా ఉండాలి అంటున్న ఐలాపూర్ గ్రామస్తులు



**నిజామాబాద్ , ఆగష్టు -07, నేటి శుభోదయ :** గ్రామ సర్పంచ్ అంటే గ్రామానికి పెద్దనే కాదు గ్రామంలోని ప్రజలకు మంచే చేసే వాడు.వారి ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించేవాడు.అలాంటి కోవకు చెందిన వాడు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ.గ్రామంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన తను ఉన్నానంటూ వారి సమస్యలు పరిస్కరిస్తున్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఐలాపూర్ గ్రామంలోనీ ప్రధాన రోడ్లు అన్ని మట్టి,బురదతో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వారి ఇబ్బందులను చూసిన గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ ట్రాక్టర్ తో రోడ్డు పై పేరుకుపోయిన మట్టి,బురదను తీయించారు.ఐతే సర్పంచ్ లక్ష్మీ నారాయణ చేపడుతున్న గ్రామ అబివృద్ధి పనులను చూసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సర్పంచ్ అంటే మా సర్పంచ్ లక్ష్మీ నారాయణ లా ఉండాలని గ్రామ ప్రజలు అంటున్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ డిమాండ్

- దీక్షను విరమింపజేసిన దళిత క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు



**వరంగల్ , ఆగస్టు 7, నేటి శుభోదయ :** దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ లో గత ఐదు రోజుల నుండి దళిత క్రైస్తవ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు ఈర్ల కుమార్ ఆధ్వర్యంలో తోటి క్రైస్తవులతో కలిసి శాంతి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నేపథ్యంలో శాంతియుత దీక్ష చేస్తున్న నాయకులకు శుక్రవారం చిలువేరు శ్రీనివాస్ వారికి మద్దతు తెలిపి అనంతరం నిమ్మరసం నాయకులకు అందించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ దేశంలో మతం మారినంత మాత్రాన ఒక మనిషి సామాజిక పరిస్థితి మారిపోదు, దళితుడు క్రైస్తవ మతంలోకి మారినా అతను ఎదుర్కొనే వివక్ష, అవమానాలు, సామాజిక వెనుకబాటుతనం అలాగే కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో దళితులకు క్రైస్తవ కల్పిస్తారని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుతూ బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. దళిత క్రైస్తవుల ప్రధాన నివేదిక అంశాలు:--మతం మారినంత మాత్రాన దళితుల సామాజిక వెనుకబాటుతనం దూరం కాదు--దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీలకు ఉన్న అన్ని రాజ్యాంగ హక్కులు కల్పించాలి.--1950 రాష్ట్రపతి ఉత్తర్వును సవరించాలని కేంద్రాన్ని కోరాలి.--సామాజిక న్యాయం జరగాలంటే దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడం అవసరం.తెలంగాణలోని అన్ని ప్రధాన క్రైస్తవ సంఘాల నాయకులు,అలాగే ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని చిలువేరు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ దీక్ష కార్యక్రమంలో వర్ధన్నపేట మండలం పాస్టర్ జన్ను ప్రభాకర్, డిసిఐవి వరంగల్ తూర్పు కన్వీనర్ ఎం కే బాబు, వరంగల్ మండల కన్వీనర్ జన్ను యోసెప్ రాజ్, జన్ను ప్రమోద్, జన్ను కర్ణాకర్,వరంగల్ యూత్ కన్వీనర్ జన్ను ప్రశాంత్, నేతలు సిలువేరు నగేష్, ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, జన్ను దయాకర్,దౌడు విజయ్ రాజు, గిన్నరపు దయాకర్ ,డాక్టర్ గనిపాక క్రాంతి, ఈర్ల హరినాథ్, జన్ను సుధాకర్, జూపాక సురేష్,అరిశం శంకర్, మంద సురేందర్, కొల్లూరి కిరణ్, జూపాక బన్నీ, పాల్గొన్నారు

## మాచిడి సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, ఆగష్టు-07, నేటి శుభోదయ :** మంథని పట్టణానికి చెందిన మాచిడి రాము గౌడ్ అన్నయ్య మాచిడి సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు.ఈ విషాద వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిమ్స్ ఆసుపత్రికి చేరుకుని మాచిడి సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.

# శాసనసభాపతికి  కొత్త బాధ్యతలు దక్కే సమయమా?

- ఎదురుచూస్తున్న వికారాబాద్ నియోజవర్గ ప్రజలు



**వికారాబాద్ , ఆగస్టు-07 , నేటి శుభోదయ :** తెలంగాణ రాజకీయాల్లో అనుభవానికి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. అధికార మార్పులు, రాజకీయ సమీకరణాలు, ఎన్నికల ఫలితాలు ఎంత వేగంగా మారినా, సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుల పాత్ర మాత్రం ప్రాధాన్యం కోల్పోదు. అలాంటి నాయకుల్లో వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఒకరు.రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసిన ఆయన ప్రయాణం, ప్రజాస్వామ్యంలో విజయాలు–పరాజయాలు శాశ్వతం కావని గుర్తు చేస్తుంది. ప్రజాప్రతినిధిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం, మంత్రిగా పరిపాలనా బాధ్యతలు నిర్వహించే స్థాయికి చేరుకుంది. ప్రభుత్వ యంత్రాంగం పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయనకు లభించిన అనుభవం రాజకీయంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.అయితే రాజకీయాల్లో విజయాలు శాశ్వతం కానట్లే ఓటములు కూడా అంతిమం కావు. ఒక దశలో ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ గడ్డం ప్రసాద్ కుమార్ రాజకీయాలకు దూరం కాలేదు. ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. అదే ఆయనను తిరిగి కీలక బాధ్యతల దిశగా నడిపించింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆయనకు తెలంగాణ శాసనసభ స్పీకర్ బాధ్యతలు అప్పగించడం కేవలం ఒక రాజకీయ నియామకంగా మాత్రమే చూడలేం. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనది. ఈ పదవిలో వ్యక్తిగత లేదా పార్టీ రాజకీయాల కంటే సభా సంప్రదాయాలు, నిబంధనలు, ప్రజాస్వామ్య విలువలకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. అధికార–ప్రతిపక్షాల మధ్య సమతుల్యత పాటించడం, సభ గౌరవాన్ని కాపాడడం, చర్చలు సజావుగా జరిగేలా చూడడం వంటి బాధ్యతలు స్పీకర్ భుజాలపై ఉంటాయి.గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్‌గా వ్యవహరిస్తున్న సమయంలో సభ నిర్వహణకు సంబంధించిన అంశాలు పలు సందర్భాల్లో రాజకీయ చర్చలకు దారితీసినా, రాజ్యాంగబద్ధమైన విధానాల ప్రకారం వ్యవహరించాల్సిన బాధ్యతను ఆయన నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పాత్ర ఎంత కీలకమో ప్రతి అసెంబ్లీ సమావేశం గుర్తు చేస్తూనే ఉంటుంది.ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై రాజకీయ చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో గడ్డం ప్రసాద్ కుమార్‌కు హోంశాఖ మంత్రి బాధ్యతలు దక్కే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ప్రభుత్వం లేదా అధికార పార్టీ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ఈ ప్రచారాన్ని వాస్తవంగా కాకుండా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చగా మాత్రమే చూడాలి.అనుభవజ్ఞులైన నాయకులను మంత్రివర్గంలోకి తీసుకోవాలా, లేక స్పీకర్ వంటి రాజ్యాంగబద్ధమైన పదవుల్లోనే కొనసాగించాలా అనేది పూర్తిగా ప్రభుత్వ రాజకీయ వ్యూహంపై ఆధారపడి ఉంటుంది. ఒకవైపు పరిపాలనా అనుభవం కలిగిన నాయకులు ప్రభుత్వానికి బలం చేకూర్చగలరు. మరోవైపు శాసనసభ వంటి కీలక రాజ్యాంగ సంస్థకు అనుభవజ్ఞుడైన స్పీకర్ ఉండటం కూడా ప్రజాస్వామ్య వ్యవస్థకు అంతే అవసరం.వికారాబాద్ జిల్లా ప్రజల కోణంలో చూస్తే, తమ జిల్లాకు చెందిన నాయకుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానంలో కొనసాగడం గర్వకారణమే. అదే సమయంలో జిల్లాకు మరింత ప్రాధాన్యం లభించాలంటే ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం మరింత ముఖ్యమైన అంశం.గడ్డం ప్రసాద్ కుమార్ భవిష్యత్ రాజకీయ ప్రయాణం ఎలా ఉండబోతోందో చెప్పడం ఇప్పుడే సాధ్యం కాదు. మంత్రివర్గంలో చోటు దక్కుతుందా? స్పీకర్‌గా కొనసాగుతారా? లేక మరో కీలక బాధ్యత వస్తుందా? అనే ప్రశ్నలకు సమాధానం రానున్న రాజకీయ పరిణామాలపైనే ఆధారపడి ఉంటుంది.ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలనా పరిజ్ఞానం, శాసనసభ నిర్వహణలో పొందిన అనుభవం గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయి. భవిష్యత్‌లో ఆయనకు ఎలాంటి బాధ్యతలు వచ్చినా, వాటిపై తుది నిర్ణయం అధికారిక ప్రకటనల ద్వారానే తెలుస్తుంది. అప్పటి వరకు వినిపిస్తున్న వార్తలు రాజకీయ విశ్లేషణలు, ఊహాగానాలుగానే పరిగణించాలి.

# ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

- ఆరోగ్య శ్రీ పరిరక్షణ అంటే పేదల ప్రాణాల పరిరక్షణ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ




**వనపర్తి , ఆగస్టు-07, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలోని పేదల ప్రాణదాత, ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన "ఆరోగ్యశ్రీ పథకం" స్ఫూర్తితో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ రోజు చిన్నంబావి మండల కేంద్రంలో "ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి ఈ కార్యక్రమం ఘనంగా  నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన చిన్నారుల గుండెజబ్బుల ఉచిత చికిత్స కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. 2004 సంవత్సరంలో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ అనే చిన్నారి కోసం మొదలైన ఈ ఉద్యమం, హైదరాబాద్‌లో భారీ ర్యాలీలు, సచివాలయ ముట్టడి, అరెస్టుల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిందని గుర్తు చేశారు. ఆ ఉద్యమ ఫలితంగానే నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి జాతీయ స్థాయి వైద్య పథకాలు పేదలకు అందుతున్నాయని తెలిపారు. పేదల ఆరోగ్య హక్కు కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి శతకోటి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేతపగ శివకృష్ణ మాదిగసీనియర్ నాయకులు సులిగిరి శ్రీనివాస్ మాదిగ, మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ మాదిగ, వై స్వామి మాదిగ, చారకొండ బాబు మాదిగ, బోరెల్లి జయరాం మాదిగ, డి ఎన్ కృష్ణ మాదిగ, బోరెల్లి రాము మాదిగ, డి ఎన్ సహదేవ్ మాదిగ, కాకనూరి కృష్ణ మాదిగ, వై.తిరుపతయ్య మాదిగ, పానుగంటి శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్షమాపణ చెప్పాలి

## : నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల చైర్మన్ నల్ల మల్లారెడ్డి



**ఘట్కేసర్ ,  ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** అకారణంగా, ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా తన పరువుకు భంగం కలిగిస్తున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ తనకు క్షమాపణలు చెప్పాలని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల చైర్మన్ నల్ల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధి నారపల్లి దివ్యా నగర్ లో నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ ... 2025 జనవరి 25 న హైడ్రా అధికారులు నారపల్లి దివ్యానగర్ లోని తన ఇళ్లు, పొలాలు,అసోసియేషన్ గోడలు కూలగొట్టడమే కాకుండా, తాను కట్టిన నాలుగు కిలో మీటర్ల గోడను కూల్చివేశామని హైడ్రా కమీషనర్ అబద్దాలు ఆడారని అన్నారు. అంతే కాకుండా నల్ల మల్లారెడ్డి ఆక్రమించిన రెండు వేల రెండు వందల ప్లాట్లను రిలీజ్ చేశామని, వంద కోట్ల విలువైన ఆరున్నర ఎకరాల భూములను స్వాధీనం చేసున్నామంటూ, సోషల్ మీడియాలో తన ఫోటో వేసి తన పరువుకు భంగం కలిగించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తాము తీసుకుని లీగల్ యాక్షన్ కు సిద్ధంగా ఉండాలని నల్ల మల్లారెడ్డి హెచ్చరించారు.

# ఆరోగ్య శ్రీ పథకం ఎమ్మార్పీఎస్ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఘనత

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్
- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పరమేష్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు చంటి మాదిగ



**వనపర్తి, ఆగస్టు-07 , నేటి శుభోదయ :** కొల్లాపూర్ మండల అధ్యక్షులు చంటి మాదిగ ఆధ్వర్యంలోన చేపట్టిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంటి మాదిగ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రధాత మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు గుండె ఆపరేషన్ల కోసం హైదరాబాదులో మహా ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని ఈ సందర్భంగా అన్నారు. ఆ ఉద్యమం ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం రూపుదిద్దుకొని నిండు అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నిండు అసెంబ్లీలో చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ కోసము ఆరోగ్యశ్రీ కార్డు తీసుకురావడానికి కారణం మందకృష్ణ మాదిగ అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్ మాట్లాడుతూ కొల్లాపూర్ మండల అధ్యక్షులు చంటి మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న చాలా శుభపరిణామం అని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ఒక కులానికే కాదు అన్ని సబ్బండ కులాలకు అందించే విధంగా పోరాటం చేసి సాధించిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కే దక్కిందని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్  అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మెస్ చెప్పు టౌన్ అధ్యక్షులు జగదీష్, పసుపుల బాలయ్య, కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు పుల్లయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి సులగిరి నాగేష్ మాదిగ, కోళ్ల నరసింహ మాదిగ, కోశాధికారి పసుపుల కుమార్ మాదిగ, టైలర్ బాలు మాదిగ, సింగోటం కురుమూర్తి మాదిగ, కోళ్ల రాముడు మాదిగ, తో పాటు ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గంజాయి తాగుతున్న ఐదుగురు అరెస్ట్

## : ఇన్స్పెక్టర్ బాలకృష్ణ



**ఖమ్మం ,  ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** గంజాయి తాగుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఖమ్మం పట్టణం కు చెందిన 1) యిటిగల సాయి గణేష్, 2) రెంటల ధనుష్ కుమార్,3) ఎం డి అరీఫ్అహ్మద్, 4) పోగుల సిద్ధూ, సూర్యాపేట కు చెందిన 5) బత్తుల ఉదయ కిరణ్ అనే వ్యక్తులు గురువారం  సాయంత్రం ఖమ్మం బై పాస్ రోడ్ లో ఒక హోటల్ పక్కన ఖాళీ స్థలంలో ఐదుగురు స్నేహితులు కలిసి గంజాయి తాగుటకు గంజాయి పోట్లాలతో ఉన్న యువకులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారు గత కొంత కాలంగా గంజాయి తాగుతున్నట్లు ఒప్పుకోగా వారి వద్ద నుండి 250 గ్రాముల గంజాయి ధర రు.15,000/-,నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీన పర్చుకొని, వారిని అరెస్ట్ చేసి శుక్రవారం  రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్ట్ కు తరలించినట్లు తెలిపారు.

# ఘనంగా నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు





**హయత్ నగర్,  ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్ కాలనీలో తన నివాసంలో జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి.జన్మదిన వేడుక సందర్భంలో నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చి నక్క రవీందర్ గౌడ్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నక్క రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా భూమిని కబ్జా చేస్తున్నారు..
## - రైతుల ఆందోళన

- 22 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిని పరిరక్షించాలని డిమాండ్..
- నవాబుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన
- అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వినతి



**పఠాన్ చెరువు, ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా నవాబుపేట మండలం లో సాగు భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, తాము దాదాపు 22 సంవత్సరాలుగా సంబంధిత భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని, అయితే ఇటీవల కొందరు వ్యక్తులు తప్పుడు హక్కులు చూపిస్తూ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యల వల్ల తమ జీవనాధారం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.భూమికి సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలను ఇప్పటికే రెవెన్యూ అధికారులకు సమర్పించినప్పటికీ సమస్యకు ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని రైతులు పేర్కొన్నారు. భూ వివాదాన్ని నిష్పక్షపాతంగా విచారించి, అక్రమ కబ్జాలను అడ్డుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన రైతులు, తమ భూములను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు చెల్లించాలి
## - చెక్ పవర్ అమలు పై డిమాండ్



**నాగోల్, ఆగస్ట్ 07, నేటి శుభోదయ :** తెలంగాణ ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కొత్తపేట రాజధాని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్‌ల సమస్యలు, గౌరవ వేతనాల అంశంపై చర్చించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి ఇప్పటికీ గౌరవ వేతనాలు అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కల్పించడం స్వాగతించదగ్గ నిర్ణయమని, అదే విధంగా గౌరవ వేతనాలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ఉప సర్పంచ్‌లకు నెలవారీ గౌరవ వేతనం, విధుల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లాల వారీగా అధ్యక్షులను నియమించారు.ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు లావుడ్యా రాములు నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోప్పుల మహేష్, బందు యాకయ్య, ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి, సుల్తాన్, ఎల్లయ్య, బత్తుల ప్రదీప్, నీలం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు భాను చంద్రశేఖర్, వంగాల భాస్కర్ రెడ్డి, గౌరవ సలహాదారులు బేరి రామచందర్ యాదవ్, చెరుకు నరసింహ, నేనావత్ నారాయణ నాయక్, రేపాక స్వామి, అధికార ప్రతినిధి గుర్రం శ్రీధర్, ఎల్పుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడి విధానం పై దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి





**ఖమ్మం, ఆగష్టు-07 , నేటి శుభోదయ :** రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం తో పంట మార్పిడి విధానాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని, రైతులు ప్రత్యామ్నాయ సాగు విధానాలు పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంటలు, బోర్ రీచార్జ్, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంచి వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి చౌక ధరల దుకాణం పరిధిలో కార్డుల సంఖ్య, లబ్ధిదారుల వివరాలు, పంపిణీ తేదీ, సమయం, వేదిక, డీలర్ల వివరాలతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి పంపిణీ కేంద్రానికి ఒక బాధ్యత గల అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు.తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు, వైద్యాధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ దరఖాస్తుల స్వీకరణలో కూడా ప్రజలు ఒకేచోట అధిక సంఖ్యలో చేరకుండా గ్రామపంచాయతీ స్థాయిలో ప్రణాళికాబద్ధంగా దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, ఆయకట్టు సాగు, తాగునీటి అవసరాలపై కూడా సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని మేజర్, మీడియం, మైనర్ చెరువుల నీటి నిల్వలపై పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసి, అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలోని చెరువుల్లో నీటిని తాగునీరు, పశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నీటి వినియోగంపై ప్రజలకు స్పష్టమైన సందేశం అందించాలని సూచించారు.రైతులకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలిపేందుకు గ్రామీణ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాలలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ రైతులకు పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఆర్డీఏ శ్రీరాం, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మనోహర్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలో సర్ ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలన .. ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ

**మియాపూర్ , ఆగష్టు-07, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్ ఓటరు క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి మియాపూర్ డివిజన్ల పరిధిలోని ప్రశాంత్ నగర్ కమిటీ హాల్, ఎం.ఎ నగర్ కమిటీ హాల్, జనప్రియ వెస్ట్ సిటీ కమిటీ హాల్, బికే ఎంక్లేవ్ కమిటీ హాల్, మయూరి నగర్ వార్డ్ ఆఫీస్, మియాపూర్ న్యూ కాలనీ వినాయక మండపం పలు కాలనీ ప్రాంతాలలో సర్ జరుగుతున్న ఓటరు ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సి సి.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు .ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అర్వత కలిగిన ఓటర్లు తప్పనిసరిగా భాగస్వామి కాగలరని కోరారు బి ఎల్ ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును ఓటు హక్కును పరీక్షించుకోవాలని



సూచించారు బూత్ లెవల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు అదేవిధంగా ఒక వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి ఒక ఓటును తొలగించి ఒకటే ఓటు ఉండేటట్లు బి ఎల్ వో లు కృషి చేయాలని నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపేతం చేయాలంటే ప్రతి అర్వత కలిగిన పౌరులు ఓటర్లుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టి పీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, మాజీ వార్డ్ కమిటీ మెంబర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నె నరేందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కాలనీ వాసులు సామి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సైని రెడ్డి, మోహన్ రెడ్డి, నాగరాజ్ పాల్గొన్నారు.


Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620